SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రముఖ మహాపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 120

ఆంధ్రపత్రిక చందా వివరాలు

కాలం 1 నుండి	పోస్టుద్వారా రు. పై.	ఏజంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	62—00	44—00
6 నెలలు	31—00	22—00
3 నెలలు	15—50	11—00
1 నెల	5—25	3—75

మేనేజరు, ఆంధ్రపత్రిక

విజయవాడ, సోమవారం 29—7—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

పోచంపాడుప్రాజెక్టు వచ్చే 5 ఏళ్లలో పూర్తి: ప్రభుత్వ దృఢనిశ్చయం

మూసీ ఆక్విడెక్టు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి ప్రకటన

నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు ముందుగా పూర్తి చేయ దలచి ట్టు వివరణ

సాగర్ ప్రాజెక్టుకు దశలనేవి లేవు

ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

హైదరాబాద్, జూలై 28: బహుళార్థ సాధకమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమగ్ర పథకమని దీనిలో మొదటిదశ, రెండవదశ అనేవి లేవని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నిన్న మూసీ ఆక్విడెక్ట్‌వద్ద నీటిని వదులుతూ, పునరుదాటించారు.

నదీజలాల వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ, చివరకు న్యాయమే జయిస్తుందనడంలో తమకెలాంటి సందేహం లేదని చెప్పారు. 32 లక్షల ఎకరాలకు సేద్యపు సదుపాయాలు కల్గించడానికి నాగార్జునసాగర్ రూపొందించబడిందని, ఈ ప్రాజెక్టు నుంచి 'పూర్తి ప్రయోజనాలు అభించేవరకు ఆంధ్రులు విశ్రమించబోరనీ ఆయన ఉద్ఘాటించారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) మూసీ ఆక్విడెక్టు, జూలై 28:

పోచంపాడు ప్రాజెక్టును నాల్గవ సంవత్సర ప్రణాళిక కాలంలో పూర్తిచేసి తీరాలనే నిశ్చయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మూసీ ఆక్విడెక్టుకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు.

నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం ఈ సంవత్సరంలో పూర్తికాగలదని దేశం మొత్తం గర్వపడదగిన ప్రాజెక్టులలో ఇది ఒకటి కాగలదని కూడా ఆయన ఈ సందర్భంలో అన్నారు.

ప్రాజెక్టుల క్రింద భూముల అభివృద్ధికి గాను రైతులకు కావలసిన అప్పులను అందుబాటులో ఉన్న వనరులన్నింటినుంచి అందజేయగలమనికూడా ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. కాల్వలద్వారా నష్టములు జరిగే ప్రతి నీటి బొట్టును వినియోగించుకొని, అధికోత్పత్తిచేసి, వచ్చే కొన్ని సంవత్సరాలలో మన దేశాన్ని ఆహారధాన్యాలు ఎగుమతి చేసే దేశంగా మార్చు చేయాలనికూడా రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి ముందు, నిర్మాణం ప్రారంభించిన ప్రాజెక్టుల పని పూర్తిచేసి, సాధ్యమైనంత త్వరలో రైతులకు ఈ ప్రాజెక్టుల ప్రయోజనాలను అందజేయాలన్న నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిందనికూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ (లాల్ బహదూర్ కాల్వ) నుంచి నల్గొండ జిల్లాలోని మూసీనది ఆక్విడెక్టుకు చేరిన నీటిని, ఈ జిల్లాలోని 40 వేల ఎకరాలలో సాగుకు నేడు ముఖ్యమంత్రి విడుదల చేశారు. నిరంతరం దుర్భిక్షానికి గురి అయ్యే ఈ ప్రాంతం రైతులు వేల సంఖ్యలో ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని, కాల్వలోకి నీరు ప్రవహించగానే జయజయధ్వానాలు చేశారు. ఆనందోత్సాహాలను వ్యక్తంచేశారు.

మూసీ ఆక్విడెక్టు పొడవు 351 అడుగులు. దాని నిర్మాణానికి అయిన ఖర్చు 79 లక్షల 50వేల రూ.తగిన నిధులు మంజూరు అయివుంటే, సంవత్సరం క్రితమే దీని నిర్మాణం పూర్తి అయివుండేదని కాల్వల చీఫ్ ఇంజనీర్ శ్రీ వి. సూర్యనారాయణ ఈ సందర్భంలో తెలియజేశారు. నాగార్జునసాగర్ కాల్వలకు నిర్మించిన ఆక్విడెక్టులో ఇది పొడవైనదని కూడా వివరించారు.

అప్పుల కొత్త పథకం

ఆయకట్టు అభివృద్ధి మంత్రి శ్రీ కె.వి. విజయభాస్కరరెడ్డి ఈ సభలో ప్రసంగిస్తూ భూముల అభివృద్ధికి తనఖా బ్యాంకులు ఇచ్చే అప్పులను అయిదు ఎకరాలోపు రైతులకు మాత్రమే పరిమితం చేయాలని, పెద్ద రైతులు షెడ్యూల్ బ్యాంకులనుంచి అప్పులు పొందేటట్లు చేసే ప్రతిపాదన ఒకటి రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో కలదన్నారు. భూముల అభివృద్ధికి పెద్ద రైతులకంటే చిన్న రైతులే ఎక్కువ శ్రద్ధ చూపి, శ్రమపడుతున్నారని కూడా అన్నారు.

మైనర్ ఇరిగేషన్‌ల మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ, ఇరిగేషన్ పనులు పెరగడంతో వచ్చే అయిదేళ్లలోను తెలంగాణ గ్రామాలు అభివృద్ధి చెంది, అభ్యుదయ పథంతో పయనించగలవనారు.

చిన్న రైతులకు విజ్ఞప్తి

ఉత్సాహము, దీక్ష, పట్టుదల వున్న ఏ జాతిగాని అభ్యుదయపథంలో పోగలదని, ఉత్సాహము గల జాతికి శక్తి, ఉత్సన్న మవుతుందని, అందువల్ల నాగార్జున సాగర్ క్రింది రైతులు, ఉత్సాహ దీక్షలతో అధికోత్పత్తికి తోడ్పడే ఆదర్శ వ్యవసాయదారులుగా పర్యిల్లాలని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి 7.30 గంటలకు మూసీ ఆక్విడెక్ట్ ప్రారంభిస్తూ తెలియజేశారు.

రైతులు, చిన్న చిన్న రైతులు కూడా డబ్బుకు ఆశపడి భూములు అమ్ముకోవద్దని, భూమివుంటే కుటుంబం సుఖంగా కలకాలం సౌభాగ్య సంపదలతో వర్ధిల్లడానికి ఆస్పదం కాగలదని ఆయన ఉద్బోధించారు.

చిన్న రైతులు అంటే 4, 5 ఎకరాలు కలవారికి కూడా మూసీనాణి హామీ యిస్తే, భూమి తనఖా బ్యాంకు ఋణాలు అభించేటట్లు చెయ్యడానికి మంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి యత్నం చేస్తున్నారని, ఆయన యత్నం ఫలిస్తే నాగార్జునసాగర్ నారికి అప్పజెప్పినందుకు సార్థకం కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇంతవరకు 150 కోట్ల రూపాయలు నాగార్జునసాగర్‌కు ఖర్చు అయిందని, అంత డబ్బులో ఒక కోటి రూపాయలు ఎక్కువ కాకపోయినా, ప్రజల ఆస్తిదానికి, సుఖానికి ఇది నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు.

కాలువల్లోకి నీరు వదలినప్పుడే రైతులు 3 పంటలు పండించారని, ఈ ఆక్విడెక్టు వల్ల 40 వేల ఎకరాలకు హుజూర్‌నగర్ తాలూకాలో నీరు లభ్యం కాగలదని, నడిజర్ నాటికి మరో 20 వేల ఎకరాలకు, వచ్చే ఏడాదిలో 2 లక్షల ఎకరాలకు నీరు లభ్యంకాగలదని ఆయన వివరించారు.

ఈ ఏడాది 14 కోట్ల రూపాయలు కేంద్రం ఇస్తుందని, ఈ ఏడాది డాం నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టును 5, 6 ఏళ్లలోపూర్తి చేసుకుంటే నుంచిదని ఆయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ, సాగర్ రైతులు ప్రసంచమంతటికీ మెప్పునకు సంపాదించా

(మిగతా 3 వ పేజీలో)

ముఖ్యమంత్రి పుట్టినరోజు

గవర్నర్ ప్రభృతుల అభినందనలు

హైదరాబాద్, జూలై 28: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి 59వ జన్మదినోత్సవ సందర్భంగా నేడు గవర్నర్ మంత్రులు ముఖ్యమంత్రిని అభినందించారు.

హనుమాన్ దేవాలయంలో ముఖ్యమంత్రి పూజాదికాలు జరిపారు. కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్యులను సందర్శించారు. ఆయన ముఖ్యమంత్రికి ఫలపుష్పాలు బహూకరించారు.

ముఖ్యమంత్రి దంపతులు ఆనంద నిలయంలో మధ్యాహ్నం జరిపిన విందుకు సభాపతి శ్రీ సుబ్బారెడ్డి, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కాసాని వెంకటరత్నం, మంత్రులు, శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీమతి ఈశ్వరీబాయ్ నగరంలోని పత్రికా విలేకరులు హాజరయినారు.

లోక్‌సభ సభాపతి డాక్టర్ నీలం సంజీవ రెడ్డి కొద్దిగా అస్వస్థులై ఉన్నందువల్ల విందుకు హాజరు కాలేక పోతున్నామని, విదేశాలనుంచి తెచ్చిన ఒక సిగరెట్‌కాస్కెట్‌ను ముఖ్యమంత్రికి జన్మదిన కానుకగా పంపారు.

సాయంత్రం మూడు గంటలకు రవీంద్ర భారతిలో జరిగిన పిల్లల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి సంగీత కచేరికి కూడా హాజరు అయినారు.

—:o:—

మద్రాసు, జూలై 28 : ప్రభుత్వరంగంలో నిర్మించబడిన 45 కోట్ల రూపాయల విలువైన నూనెశుద్ధి కర్మాగారం ఫిబ్రవరి 69 లో పని ప్రారంభించగలదని తెలుస్తోంది ముప్పాతిక భాగం పనిపూర్తి అయింది.

రష్యా నాయకత్వం పట్ల శాస్త్రవేత్తల వైమనస్యం

పోలిట్ బ్యూరో "పిరి వారి" కి నిలయంగా విమర్శ: టెలిగ్రాఫ్ వెల్లడి

లండన్, జూలై 28 : ఇద్దరు సోవియెట్ మేధావులు సోవియెట్ రాజకీయ, సాంఘిక వ్యవస్థపై చేసిన నిశిత విమర్శ గురించి "సండేటెలిగ్రాఫ్" పత్రిక నేడు ఒక వార్తను ప్రముఖంగా ప్రచురించింది.

"రష్యాలో స్వాతంత్ర్య వాణి" పాంక వర్గంపై ఉదజని బాంబు అధినేత దాడి" "క్రెమ్లిన్ నాయకుల బెదరిగొట్టుతనం" అనే శీర్షికలతో ఆ వార్తను మొదటి పేజీలో ప్రచురించారు.

ఇటోర్ శామ్యూల్ అనే విలేఖరి పంపిన ప్రధానమైన వార్తలో ఈ విధంగా ఉంది : చెకోస్లొవాకియా సంక్షోభం విషయంలో క్రెమ్లిన్ తటపటాయింపుకుగల ముఖ్యమైన కారణాలలో ఒక దానిని గురించి రష్యానుంచి లభించిన ఒక ముఖ్య పత్రంవల్ల కొత్త విషయాలు తెలిశాయి. రష్యా శాస్త్రవేత్తలలోని ఉన్నత వర్గాలలో తీవ్రమైన వైమనస్యం ఉన్నదనే విషయం దీనివల్ల తేటతెల్లమైనది.

"ఈ పత్రం 12 వేల పదాలుగల వ్యాసం. పురోగతి, శాంతియుత సహజీవనం, మేధావుల స్వేచ్ఛ" అని దీనికి శీర్షిక పెట్టారు.

"రష్యా అంతటా అక్రమంగా చలామణి అవుతున్న రష్యన్ వ్రాతప్రతులన్నింటిలో ఈ పత్రం అతి ముఖ్యమైనదని చెప్పవచ్చు. ఇలా చెప్పడానికి కారణమేమిటంటే ఈ వ్యాస రచయిత పేరును గుర్తించడం జరిగింది. ఆ రచయిత విద్యావేత్త అయిన ఆంద్రీ డిమిట్రివిక్‌సఖరోవ్. వయస్సు 47 సంవత్సరాలు. రష్యా దర్శోనూక్లియర్ కార్యక్రమాన్ని అమలుజరిపే విభాగానికి అధిపతి. ఆయన్ను ఆయన సహచరులందరూ సోవియెట్ ఉదజని బాంబు పితామహునిగా పిలుస్తారు''

గత నెలలో రష్యానుంచి అమెరికా వచ్చి వేసిన ఒక ప్రముఖ సోవియెట్ సాహిత్య నిమర్శకుడు మాస్కోలోని ప్రస్తుత నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు టెలిగ్రాఫ్ వ్రాసింది. 47 సంవత్సరాల వయస్సుగల శ్రీ ఆర్కాడీ బెలిన్‌కాంగ్ చేసిన ఆ విమర్శకు చెందిన ప్రకటన ఈ మధ్యనే లండన్‌లో అభించినదని టెలిగ్రాఫ్‌లో కమ్యూనిస్టు వ్యవహారాల గురించి వ్రాసే స్టీఫెన్ కాన్‌స్టంట్ పేర్కొన్నారు. బెలింకాగ్ రష్యానుంచి అమెరికాకు వచ్చివేసే ముందుగా ఒక వ్యాసాన్ని వ్రాశాడని, అందులో 11 మంది సభ్యులుగల పొలిట్ బ్యూరోను "డస్సిపోయిన, భయపడిపోయిన వ్యక్తుల సముదాయంగా" ఆయన అభివర్ణించారని పత్రిక తెలియజేసింది.

విద్యావేత్త సుఖరోవ్ వ్యాసంలో ఆయన వ్యక్తిగత భావాలు మాత్రమే కాకుండా సోవియెట్ రష్యాలోని అనేకమంది శాస్త్రవేత్తల సాంకేతిక నిపుణుల అభిప్రాయాలు కూడా ప్రతిఫలిస్తున్నాయని టెలిగ్రాఫ్ వివరించింది.

"రష్యా రాజకీయసాంఘిక వ్యవస్థ గురించి సుఖరోవ్ నిర్మొగమాటంగాను, వాడిగాను విమర్శ చేశారు. ప్రస్తుత పాలనావ్యవస్థను మవుటకంగా స్టాలిన్ రూపొందించిన అది అలాగే కొనసాగుతున్నదని ఆయన భావించారు" అని పత్రిక వ్రాసింది.

18 ఏండ్లకే వోటు హక్కు కల్పించాలి

స్వతంత్రపార్టీ మినహా మిగతా అన్ని ప్రతిపక్షాల నాయకుల అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 28:

భారత్‌లో వోటింగ్ హక్కు లభించేందుకు వయఃపరిమితిని 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించాలని స్వతంత్రపార్టీ మినహా మిగతా అన్ని ప్రతిపక్షాల నాయకులు కోరుతున్నారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ, మితవాద కమ్యూనిస్టుపార్టీ, జనసంఘం సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీల నాయకులతో యు.ఎన్.ఐ. విడివిడిగా ఇంటర్వ్యూలు జరిపినప్పుడు, ఈ నాయకులు హర్షాన్లాడుతూ నేటి యువతీ యువకులు, లోగడ అదే వయస్సులో తమ తలిదండ్రులు ఉన్నప్పటి పరిస్థితికంటే, ఎక్కువ పరిపక్వ దశలో ఉన్నారని అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు మాత్రం దీనిని వ్యతిరేకిస్తూ, ఇంకా నిరక్షరాస్యత నెలకొన్న నేటి పరిస్థితులలో వోటింగ్ వయస్సు తగ్గించడం వల్ల మంచికంటే చెడే ఎక్కువ జరుగుతుందని హెచ్చరించారు.

కాంగ్రెసు ప్రతినిధి ఒకరు వ్యక్తిగతంగా ఈ మార్పుకు సుముఖత వ్యక్తంచేస్తూ, అయితే దీనిని ప్రవేశపెట్టేందుకు తొందర పడరాదన్నారు.

గత వారం బ్రిటన్ తమ దేశంలో 18 సంవత్సరాలు పైబడిన పౌరులందరికీ వోటింగ్ హక్కు మంజూరు చేయాలని నిశ్చయించింది. అమెరికాకూడా ఇలాంటి చర్య తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

జీవన పరిస్థితులు, సౌకర్యాలు మెరుగుపడి నేటి బాలలు ఎక్కువ పరిపక్వ స్థితి పొందారన్న కారణంగా బ్రిటన్ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

భారత్‌లోకూడా వోటింగ్ వయః పరిమితి తగ్గించాలా ? వివిధ పక్షాల నాయకులు శ్రీ సాదిక్‌అలీ (కాం)శ్రీ దయాభాయ్‌పటేల్ (స్వ.), శ్రీ బలరాజుమదోక్ (జనసంఘం), శ్రీ భూపేష్‌గుప్తా (మి.క.), శ్రీ ఎ.కె. గోపాలన్ (ఆ.క.), శ్రీ ఎన్.ఎం. జోషి (ఎస్.ఎస్.పి.), శ్రీ ఎస్.ఎన్. ద్వివేది (పి.ఎస్.పి), శ్రీ కె. మనోహరన్(డి.ఎం.కె.), లను లోక్‌సభలో పిన్న వయస్కుడైన సభ్యుడు శ్రీ పి.ఎం. సయీద్‌లను ఈ ప్రశ్న వేయడం జరిగింది.

శ్రీ సాదిక్ అలీ మాట్లాడుతూ ఈ సమస్య కాంగ్రెస్‌పార్టీ ముందు రాలేదు గనుక, పార్టీ అభిప్రాయాన్ని తాను చెప్పజాలనన్నారు. ఇప్పుడు ఈ సమస్య వచ్చిందని, దీనిని గురించి అంతా తీవ్రంగా ఆలోచించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యత్వానికి నిర్ణయించిన కనిష్ట వయఃపరిమితి 18 సంవత్సరాలని, వోటింగ్ హక్కు లభించజేసేందుకు వయఃపరిమితికూడా 18కి తగ్గించడానికి

(మిగతా 5 వ పేజీలో)

మొరార్జీ కారుపై జనం దాడి

రాళ్ల వర్షంలో 20 మందికి గాయాలు : 24 మంది అరెస్టు

వార్ధా, జూలై 28: గాంధి శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఒక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపడానికి ఉప ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఇక్కడకు వచ్చినప్పుడు సుమారు వెయ్యిమంది జనం పోలీసు వలయాన్ని చేదించుకుని రాళ్ళు, మట్టిరువ్వడం ప్రారంభించారు.

ఉపప్రధాన మంత్రికారు ఎట్టినష్టం లేకుండా తప్పించుకుపోగలిగిందిగాని, కొన్ని ఇతర కారుల అద్దాలు పగిలి పోయాయి.

రాళ్ళ దెబ్బలు తగిలి ఎనిమిది మంది పోలీసులు సహా 20 మంది గాయపడ్డారు.

పోలీసులు 24 మంది వ్యక్తులను నిర్బంధించారు. వారిలో కొందరు విద్యార్థులు ఉన్నారు. వారిని ఆ తరువాత విడిచిపెట్టారు.

అంతకు మునుపు ఉపప్రధానమంత్రికి స్వాగతం ఇవ్వవలసిన చోట పోలీసు వలయాన్ని చేదించుకు రావడానికి ప్రయత్నించిన జన సమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలు ఉపయోగించారు.

విదర్భలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనీ, వార్ధాలో భారీ పరిశ్రమ నొకటి నెలకొల్పాలనీ జనం నినాదాలు చేశారు. ఉదయం నల్ల జెండాలు, అట్టలు పుచ్చుకుని పురవీధులలో వూరేగారు.

—:o:—

హిందీ పుస్తకాల కొనుగోలు

ఇతర భాషలవారికి విరాళాలు

న్యూఢిల్లీ, జూలై 28: హిందీయేతర భాషా ప్రాంతాలలోని స్వచ్ఛంద హిందీసంస్థలకు, గ్రంథాలయాలకు, కళాశాలలకు, పాఠశాలలకు ఉచితంగా యివ్వడానికి హిందీ గ్రంథాలు భారీ ఎత్తున ఖరీదు చేయడానికి కేంద్ర హిందీ డైరెక్టరేటు వారు నిర్ణయించారు.

పుస్తకాలు ఆగస్టు 31 లోగా చేరాలి. అవి 1965 తరువాత ప్రచురించినవై ఉండాలి.

నాటకాలు, పద్యకావ్యం, వ్యాసాలు, జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు— చరిత్ర—సంస్కృతి— విమర్శ, సైన్సు, విజ్ఞానానికి సంబంధించినవై ఉండాలి. పక్షపత్రికలు,నెలసరి, త్రైమాసపత్రికలను కూడాస్వీకరిస్తారు.

—:o:—

పశ్చిమ పాకిస్తాన్‌లో ఉక్కు కర్మాగారం

రష్యా సహాయం : ఆరు నెలల్లో నివేదిక

న్యూఢిల్లీ, జూలై 28: పశ్చిమ పాకిస్తాన్‌లోని కీలాబాగ్‌వద్ద రష్యా సహాయంతో నిర్మాణం చేయదలచిన ఉక్కు కర్మాగారంలో వెనులబాటు విషయమైన నివేదిక ఆరు నెలలో తయారు కాగలదని పాకిస్తాన్‌రేడియో ప్రకటించింది.

ఉక్కు కర్మాగార స్థలం విషయంలో రష్యన్ నిపుణుల బృందం సంతృప్తి చెందినట్లు తెలుస్తున్నది.

భారత, అమెరికా దేశాల చర్చలు ప్రయోజనకరం

సంయుక్త ప్రకటనలో వెల్లడి : సన్నిహిత సంబంధాల అభివృద్ధికి అవకాశాలపరిశీలన

న్యూఢిల్లీ, జూలై 28:

ఉభయత్రా ఆసక్తిదాయకమైన విషయాలపై భారత అమెరికా ప్రభుత్వాలమధ్య ఇక్కడి కొనసాగిన చర్చలు నేడు ముగిశాయి. "చిరకాలమైత్రిలో ఈ నూతన యత్నం అన్ని విధాల ప్రయోజనకరమైనద"ని ఈ సందర్భంలో వెలువడిన సమిష్టి ప్రకటన తెలుపుతోంది.

న్యూఢిల్లీ, జూలై 28 :

ద్విపక్ష సమాలోచనలకు దీనిని తొలి సమావేశంగా పరిగణించి, వరుసగా ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలనీ, ఈ మారు సమావేశం వచ్చే ఏడు వాషింగ్టన్‌లో జరగాలనీ ఉభయవర్గాల వారు అంగీకరించారు

నిర్దిష్ట సమస్యలపై ఒప్పందానికి రావాలన్న లక్ష్యంతో ఈ చర్చలు జరుగలేదనీ, ఎదటివారి ధోరణులను వాటికి ప్రతిపదికగా గల అంశాలను మరింత వివరంగా తెలుసుకునేందుకు ఈ చర్చలు అవకాశం కల్పిస్తున్నట్లు ఉభయవర్గాలవారు ఎరికివారు భావించారనీ సమిష్టి ప్రకటన తెలియజేసింది.

ప్రపంచ శాంతిని మరింత మెరుగుపరచేందుకు, భారత—అమెరికా దేశాల మధ్య ఇంతకు ముందే ఉన్న సన్నిహిత సంబంధాలను ఇంకా అభివృద్ధిపరచుకునేందుకు గల అవకాశాలను కూడా ఉభయదేశాల ప్రతినిధివర్గాలు పరిశీలించాయి.

సమిష్టి ప్రకటనలో ఇలా ఉంది. ఉభయత్రా ఆసక్తిదాయకమైన విషయాలను గూర్చి చర్చించేందుకు భారత అమెరికా ప్రభుత్వాల ప్రతినిధులు జూలై 26 వ తేదీనుంచి 28 వ తేదీవరకు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. భారత ప్రతినిధివర్గానికి సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, అమెరికా ప్రతినిధి వర్గానికి విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ నికోలస్ కాట్జెన్‌బాచ్ నాయకత్వం వహించారు.

"ఈ మూడు రోజుల చర్చలలో ఉభయ ప్రతినిధివర్గాల సభ్యులు తమ తమ దేశాలలో కలిగిన పరిణామాలను గూర్చి పరస్పరం సమాచారం అందజేసుకున్నారు. విదేశాంగ విధానానికి సంబంధించిన ఉభయుత్రా ఆసక్తిదాయకమైన సమస్యలను సవివరంగా పరిశీలించారు. ప్రపంచంలో ఉద్రిక్తతకు కారణమవుతున్న వివిధ సమస్యలను గూర్చి చర్చించి ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకున్నారు.

"నిర్దిష్ట సమస్యలపై ఒప్పందం కుదుర్చుకోవాలన్నసంకల్పం లేదు. ఎదటివారి ధోరణులను గూర్చి నాటికి ప్రాతిపదికగా గల అంశాలను గూర్చి మరింతగా తెలుసుకునేందుకు ఉభయవర్గాలు దీనివొక అవకాశంగా పరిగణించాయి. ప్రపంచశాంతిని మెరుగుపరచేందుకు, భారత్ అమెరికా దేశాల మధ్య ఇదివరకే సన్నిహితంగా ఉన్న సంబంధాలను మరింత అభివృద్ధి పరచుకునేందుకు గల అవకాశాలను కూడా ప్రతినిధివర్గాలు పరిశీలించాయి.

"చిరకాలమైత్రిలో ఈ నూతన యత్నం అన్ని విధాల ప్రయోజనకరమైనట్లు ఉభయవర్గాల వారు చర్చల అంతంలో అభిప్రాయపడ్డారు.

ద్విపక్ష సమాలోచనలకు దీనిని ప్రథమ సమావేశంగా పరిగణించాలనీ ఈ మారు సమావేశం వాషింగ్టన్‌లో వచ్చే ఏడు జరగాలనీ అని అంగీకరించాయి"

కులమతాలకు అతీతంగా బాలల పెంపకం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 28:

అసూయాకులు, నిష్కల్మష హృదయులయిన పసిపిల్లలను చిన్నతనాటి నుంచి కుల, మత, భాషా ప్రాంతీయతత్త్వాలకు అతీతమైన వాతావరణం లోపించేలవలసిన ప్రత్యేక బాధ్యత ప్రస్తుతం దేశంలో తల ఎత్తుతున్న వేర్పాటు వాదమైన వున్నదని నే డిక్కడ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నొక్కి చెప్పారు.

అసూయాద్వేషాలు సగలు, కలుషితలతో కూడుకున్న యీ విషపూరిత వాతావరణం పసిడి హృదయాలను కమ్ముకుంటే జాతీయ సమైక్యతా సాధన అసాధ్యం అవుతుందని ఎందుగా మాత్రమే మిగిలిపోగలదని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

తమ చుట్టు ఉండే సంపదను సౌందర్యాన్ని గురించి అవగాహన చేసుకుంటూ, ప్రేమిస్తూ, అనుభవిస్తూ, సొంపొందిస్తూ పొగిలిన మనస్తత్వాన్ని చాలలో కలిగిస్తూ వారిని మత, భాషా,ప్రాంతీయ దురభిమానాలకు దూరమైన వేదికపై లీసుకొని రావాలన్నది లక్ష్యం. నేటి పన్నెండు సంవత్సరాలలోపు పిల్లలకే యీ మండలిలో ప్రవేశం అభిస్తుంది. సారికి సంగీతం సాహిత్యంలో పోటీలు జరుగుతాయి మండలి నిర్వహణ.

ఇటువంటి దన్నత అలవాటు ఎంతో

లతో యీమండలి ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆహ్లాదపరుస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం అన్ని దేశాలలోను కేవలం పట్టు రూపంలో అభివృద్ధి జరుగుతున్నదని వ్యక్తిగత ప్రవర్తనలో నడవడిలో వాంచనీయమైన మార్పులు కనుపించడం లేదని ఆయన అన్నారు. మానసిక వికాసాభివృద్ధి అందరి దృష్టిని తప్పించుకొనినట్లు తమలో ఒక భావన కలుగుతున్నదని అన్నారు. భారత దేశంలో దురదృష్టవశాత్తు ఇంతవరకు బాలల అభివృద్ధికోసం ప్రభుత్వం అర్థికాభావం దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ చూపలేక పోయిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఇంకా కనీస అవసరాలను సమకూర్చుకోవడంకోసమే ప్రభుత్వం కృషి చేయవలసి వస్తున్నదన్నారు.

(మిగతా 5 వ పేజీలో)

కొత్త పది రూపాయల నోట్లు

బొంబాయి, జూలై 28 : నిన్నగా నోట్లతో 10 రూపాయల నోట్లను సులువుగా పోల్చుకొనేందుకు వీలుగా కొత్తరకం 10 రూపాయ నోట్లను తయారుచేసి విడుదల చేయాలని, రిజర్వు బ్యాంకు తలపెట్టింది.

ఇప్పుడున్న 'అశోకస్తంభం 10 రూపాయి' నోట్లుకూడా చెలామణిలో ఉంటాయి.

కొత్త నోట్లకు వినియోగించే రాగితం ఇప్పుడు రాయరుచున్నదేగాని రంగు మారుతుంది. నలుపు నీలం కలసిన రంగులో ఉండి, దానిలోపల గోధుమ, నారింజ, ఆకుపచ్చ రంగులను అద్దాలకు ఇతర ముద్రలకు వాడుతారు. పైజలో మార్పు ఉండదు. నోటు వెనుకకూడా యిదే రంగు రాని అవుపచ్చ ఉండదు.

రెండు మూడు సంవత్సరాల్లో తిండిగింజల దిగుమతికి స్వస్తి

ఉపప్రధాని మొరార్జీదేశాయ్ ఉద్ఘాటన

సేవాగ్రామ్ (మహారాష్ట్ర), జూలై 28:

రెండు మూడు సంవత్సరాల తరువాత భారత్ ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోదని ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ పేర్కొన్నారు.

లోగడ వ్యవసాయ కార్యక్రమాల ఫలితాలు ప్రస్తుతం సమకూరుతున్నాయని, వచ్చే రెండు మూడు సంవత్సరాలలో అత్యధిక ఫలితం సమకూరగలదని ఆయన అన్నారు.

గాంధిజీ శతజయంత్యుత్సవ సంఘానికి సంబంధించిన రాష్ట్ర సంఘం, ఉపసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు మూడు రోజుల సమావేశాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో వరుసగా సంభవించిన అనావృష్టి పరిస్థితులవల్ల పస్తులు ఎదుర్కొంటూ ఉండడానికి భారత్ తిండిగింజలను దిగుమతి చేసుకోవలసి వచ్చిందని శ్రీ మొరార్జీ అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం కృషి చేయడం లేదన్న అభిప్రాయాన్ని కొందరు వ్యక్తీకరిస్తున్నందుకు ఆయన విచారం వ్యక్తపరచారు. ఇది దేశానికి అరిష్టదాయకమన్నారు. ఉత్పత్తి పెంపుదలకు ప్రతివారు శాయశక్తులా కృషి చేసేవిధంగా వాతావరణం రూపొందించాలన్నారు.

మహాత్మాగాంధి బోధనలను ప్రచారం చేయడానికి శతజయంత్యుత్సవ సందర్భంగా కృషి చేయాలన్నారు.

మత సామరస్యం కావాలన్నారు. దేశంలో మత సామరస్యం కోసం ప్రముఖులైన గాంధేయులు సమావేశాలు తరుచు జరుపాలన్నారు.

శతజయంత్యుత్సవాల తరువాత ప్రతి గ్రామంలోను పంచనీటి సౌకర్యాలు ఉండాలని అస్పృశ్యతను 'పూర్తిగా నివారించాలనిఅన్నారు

భారత్ సరియైన పథంలో ముందుకు సాగుతున్నదని లాభి శాంతియుతంగా జరుగుతున్నదని శ్రీ మొరార్జీ అన్నారు. మద్యపాన నిషేధం విషయంలో గాంధిజీ బోధనలను అనుసరించాలన్నారు.

గుజరాత్ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రతి అంశంలోను దేశం స్వయం సమృద్ధంగా ఉండాలని గాంధిజీ వాంఛించారన్నారు.

మద్యపాన నిషేధం సాంఘిక ఆర్థికసమస్య అని అందువల్లగాంధిజీ దానిక

దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం 14

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు 13—8—68 తేదీ మ: 3 గంటల వరకు అందుకొనబడి అదే రోజు మ: 3—30 గంటలకు తెరువబడును.

వరుస నెం:	పనుల వివరములు	ధరావత్తు సొమ్ము
1.	పీ.డబ్ల్యు. కాంట్రాక్టు తేది 30—6—1969 తో అంతమగు కాలములోగా యీ క్రింది జోనులలో పనులు చేయుట మరియు సామగ్రి సప్లయి చేయుట. (ఎ) కదిరి, మదనపల్లి మరియు కలికిరి పర్మనెంటు వే సెక్షనులు గల "ఎల్"జోన్ (బి) పాకాల మరియు చిత్తూరు పర్మనెంటు వే సెక్షనులు గల 'ఎం'జోన్	రు. 1000—00

టెండరు ఫారము ఖరీదు రు. 5 —(అయిదు రూపాయలు మాత్రము) డివిజనల్ పీ మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికిగాని లేక దక్షిణ రైల్వేమీది యే స్టేషన్‌మాస్టర్ వద్దగాని చెల్లించి(ఈ డబ్బు తిరుగు జమరాదు) పొందిన రశీదు టెండరు ఫారములకై పంపు అభ్యర్థనకు జతపర్చి పంపవలెను.

టెండరు ఫారములు తేది:12—8—68 మ: 12 గంటల వరకు మాత్రమే జారీచేయబడును. డివిజనల్ పీ మాస్టర్, దక్షిణరైల్వే గుంతకల్లువారికి 12—8—68 తేదీ సా: 3 గంటలకు ముందుగా ధరావత్తు సొమ్ము డిపాజిటు చేయవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు, (వర్క్స్)
గుంతకల్లు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

1968 సెప్టెంబరు—అక్టోబరులో యూనివర్శిటీ పరీక్షలు యీ క్రింద తెలిపిన తేదీలలో ప్రారంభిపబడుచున్నవని యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది. పూర్తి వివరములు గల టైమ్ టేబిల్సు కాలేజి ప్రిన్సిపాల్సుకు పంపబడునూ, ఆంధ్ర ప్రదేశ్ గజిట్‌లోకూడా 1968 ఆగస్టు మూడవవారములో ప్రకటింపబడును.

వరుస నెంబరు	పరీక్ష పేరు	ప్రారంభమగు తేదీ
1.	మెట్రిక్యులేషన్, ప్రీ యూనివర్శిటీ, మరియు ఓరియంటల్ టైటిల్స్.	23 సెప్టెంబరు 1968
2.	పార్టు I—మొదటియేడాది బి. ఏ, బి. ఎస్‌సి., బి. కామ్ రిపైజ్డ్ రెగ్యులేషనులు మరియు బి.ఏ. (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు	23 సెప్టెంబరు 1968
3.	పార్టు I—రెండవ యేడాది బి. ఏ, బి. ఎస్‌సి., బి. కామ్. (రిపైజ్డ్ రెగ్యులేషనులు) మరియు బి.ఏ (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు	24 సెప్టెంబరు 1968
4.	పార్టు II—బి.ఏ, బి. ఎస్‌సి, బి. కామ్. డిగ్రీ పరీక్షలు (మూడు యేండ్ల పాత రెగ్యులేషనులు) మరియు పార్టు II—వెనదటి యేడాది బి. ఏ, బి. ఎస్‌సి, & బి. కాం (రిపైజ్‌డ్ రెగ్యులేషనులు) మరియు బి.ఏ (శాస్త్రములు)డిగ్రీపరీక్షలు	3 అక్టోబరు 1968
5.	పార్టు II—రెండవ యేడాది బి.ఏ, బి. ఎస్‌సి, బి. కాం. (రిపైజ్‌డ్ రెగ్యులేషనులు) మరియు బి. ఏ (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు	4 అక్టోబరు 1968
6.	పార్టు II—మూడవ యేడాది బి.ఏ, బి. ఎస్‌సి, బి. కామ్. (రిపైజ్‌డ్ రెగ్యులేషనులు) మరియు బి.ఏ (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు	5 అక్టోబరు 1968
7.	బి. సంగీతం, సంగీత విశారద, నాట్య విశారద, వాద్య విశారద, సంగీత ప్రవీణ టైటిలు	23 సెప్టెంబరు 1968
8.	పార్టు I—మొదటి యేడాది ఎం. బి. బి. ఎస్.	23 సెప్టెంబరు 1968
9.	బి. ఇ., (అన్ని పరీక్షలు)	23 సెప్టెంబరు 1968
10.	బి. ఇడి.,	23 సెప్టెంబరు 1968

పరీక్షా కేంద్రముల ప్రధాన సూపరింటెండెంట్లకు పై పరీక్షలకు సంబంధించిన హాలు టిక్కెట్లు, టైమ్ టేబిల్సు, మరియు అభ్యర్థులకు సలహా కాపీలు, పంపబడును అభ్యర్థులు, తమ హాలు టిక్కెట్లకు లేదా పరీక్ష ప్రారంభించుటకు 3 దినముల ముందుగా పై అధికారి నుండి తీసికొనవలెను.

తిరుపతి, తేది. 24-7-68 } శే వి వి సుబ్బరాజు, రిజిస్ట్రార్.

భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్స్ లిమిటెడ్, విశాఖపట్నం.

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

టెండరు నోటీసు NO. BHPV/CCE/ELEC/AD/16/68

భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్స్ లిమిటెడ్, విశాఖపట్నం వారి మొదటి తరగతి కంట్రాక్టరు నుండి క్రింద తెలిపిన పనులకు సీలు చేసిన టెండరు కోరబడుతున్నవి.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్ట్ డిపాజిట్	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తి చేయు కాలము	టెండర్లు తెరువబడు తేది
1.	బి హెచ్ పి వి ప్లేట్ స్టోర్సు నుండి అవుట్ డోర్ అండర్ గ్రౌండ్ కేబుల్ రవాణా చేయుట మరియు సదరు కేబుల్సును వేయుట జంక్షనుట పరిశోధించుట & పనిచేయుటకు ఉపయోగించుట మరియు బిహెచ్‌పివి ప్లాంట్ ప్రాంత లో విధిదీపములు నెలకొల్పుట, సెరిఫిలిత్రైటింగ్ యేటుచేయుట	రు. 1500	రు. 40	6 నెలలు	31-8-68

ధరావత్తు సొమ్ము టెండరుతో కూడా లేనిచో, లేదా బ్యాంకు డ్రాఫ్టుగా లేక బ్యాంకర్స్ పేఆర్డర్‌గా వెంపవలెను. ధరావత్తు సొమ్ము మరే విధముగా పంపితిని అంగీకరించబడదు. విజయము పొందిన కంట్రాక్టరుకు టెండరు అంగీకరించబడిన తర్వాత లేక ఆరు నెలల తర్వాత మాత్రమే ఇది వాపసు యివ్వబడును. విజయము పొందిన కంట్రాక్టరుల విషయములో కంపెనీవారు ఇకా రిటీ ఇవలసిన పని విలువ యొక్క 10% మొత్తమునకు సమకట్టవలెను, పని పూర్తి అయిన తర్వాత ఆరు మాసముల కాలమువరకు ఉంచుకొనబడును.

టెండరు మరియు ఇతర వివరములు చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్సు లిమిటెడ్ నట్టాయ్యపాలెం, తుంగలం పోస్టు, (విశాఖపట్నంజిల్లా) ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుండి 29-7 68 తేదీనుండి 20-8-68 తేదీ వరకు టెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు 31-8-68 తేదీ మ॥ 2-00 గంటల వరకు అందుకొనబడి, అదే రోజు వెంటనే ఆ సమయములో పోటీదారులచే హాజరైన టెండర్లు ఎదుట తెరువబడును. సీలు టెండర్లుగల కవరు మీద యీ క్రింది వివరములు వ్రాయవలెను.

"Tender No. BHPV/EL/16/68/AD Due On 31-8-1968"

క్రింద కాంట్రాక్టు ఫారం వివరములను చెల్లువరచని లేక టెండరు విలువను మొత్తములను గుర్తించని అసంపూర్తి టెండర్లు అప్పటి కప్పుడే నిరాకరింపబడును.

ఏ కారణములను వివరించకుండా, చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, యే టెండరు లేక అన్ని టెండర్లను నిరాకరించు లేక అంగీకరించు హక్కు రిజర్వు చేసికొనియున్నారు. డ్రాయింగులను ఈ క్రింది సంతకపుదారు ఆఫీసులో తనిఖీ చేసికొనవచ్చును.

(సం) వి. ఎల్. ఎన్. రావు,
చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు.

ప్రాంతీయ అవసరాలకోసం ప్రాజెక్టుల నిర్మాణానికి స్వస్తి

లంకసాగ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

"ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి లంకసాగర్ ప్రాజెక్టు, జూలై 27— ప్రాంతీయ అవసరాల దృష్టితో ప్రాజెక్టుల నిర్మాణ పద్ధతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వస్తి చెప్పింది. ఇక స్వదేశీ కొన్ని ప్రాజెక్టులమీద నే దృష్టిని కేంద్రీకరిస్తున్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి లంకసాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో వెల్లడించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇది వరలో ప్రాంతీయ అవసరాలు అనే దృష్టిలో అనేక ప్రాజెక్టులకు కాస్త కాస్త ఖర్చు చేశాము. అది తిరుపతి కృష్ణవరంలాగా అయింది. పూర్తికావు. మళ్లా వేసీ చేబట్టడానికివీలులేదు. ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులమీదనే శ్రద్ధ కేంద్రీకరించి పూర్తి చేస్తున్నాం.

"కలెక్టరుగారు వర్క్స్‌శాఖ బుల్‌డోజర్‌కు చార్జి చేసేరేట్లు వ్యవసాయశాఖ రేట్లు కన్నా ఎక్కువ అన్నారు. నిజమే. అయితే వర్క్స్‌శాఖవారు ఎప్పుడు పట్టితే అప్పుడు బుల్‌డోజర్ సప్లయి చేయగలరు. వ్యవసాయ శాఖమీద ఆధారపడితే మూడు నాలుగు నెలలు పడుతుంది. వచ్చినా 6 గంటలు పనిచేసి మిగతా 6 గంటలు మూలపడుతుంది" అన్నారు. ఏమైనా ఈ ప్రాజెక్టులమీద పెట్టిన ఖర్చు అంతా రైతులు మూడు నాలుగు సంవత్సరాలు సాధించుకోగలరు. దేశసంపద పెరుగుతుంది" అన్నారు.

సిద్ధారెడ్డి

మంత్రి శ్రీ సిద్ధారెడ్డి తమ ప్రసంగంలో "ఈ ప్రాజెక్టుకుగాను ఎకరానికి వెయ్యి రూపాయలు ఖర్చవుతోంది. నూటికి 1 రూపాయి వడ్డీ వేసుకున్నా సంవత్సరానికి వడ్డీ క్రింద 120 రూపాయలు అవుతుంది. రైతులనుండి నీటివన్ను క్రింద 15 లేక 20 రూపాయలు కన్నా రాదు. అందువల్ల లాభ దృష్టితో ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను నిర్వహించటం లేదు" అని స్పష్టం చేశారు.

"ఈ ప్రాజెక్టుతోపాటు ఈ సంవత్సరం చేపట్టిన రెండో మధ్యంతర ప్రాజెక్టు 'వరహ' ప్రాజెక్టుకుకూడా అయిదు ఆరు వేల ఎకరాలు మాత్రమే సాగవుతుంది. నాగార్జున సాగర్ కాలువలు, పాలేరు, వైరా, లంకమల్లి ప్రాజెక్టులలోకి కలుస్తాయి కాబట్టి వర్షాలు కురవకపోయినా, కృష్ణలో నీరు లేకపోయినా కూడా ఈ జలాశయాల్లో పుష్కలంగా నీరు ఉంటుంది కాబట్టి రెండవ పంట వండించుకోవచ్చు" అన్నారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి తమ ప్రసంగంలో ఇదివరలో వివిధ ప్రాంతాల ప్రతినిధులు ఆయా ప్రాంతాల ప్రయోజనాల దృష్ట్యా అనేక ప్రాజెక్టులను మంజూరు చేయమని కోరటంతో అనేక ప్రాజెక్టులకు తలా కొంచెం డబ్బు మంజూరు చేయటం ఏదీ పూర్తికాక నిలిచిపోవటం జరిగిందని, ఇప్పుడు అలాకాక ముఖ్యమైనవి, అధిక ప్రయోజనం చేకూర్చగల ప్రాజెక్టులను ఎన్నికచేసి, వాటిని పూర్తి చేయటానికి కావలసిన ధనం అంతా మంజూరు చేస్తున్నాము అన్నారు.

ఈ సంవత్సరం రెండు మధ్య తరహా ప్రాజెక్టులను రాష్ట్రంలో చేపట్టడం జరిగిందని, అందులో ఈ ప్రాజెక్టు ఒకటని, విశాఖ పట్నంజిల్లాలో వరహా ప్రాజెక్టు మరొకటి అన్నారు. వరహా ప్రాజెక్టుకు ఆగస్టు 2 వ తేదీ ప్రారంభోత్సవం జరుగుతుందని ప్రకటించారు.

శ్రీ సిద్ధారెడ్డి తమ ప్రసంగంలో "ఈ జిల్లాలో ఈ సంవత్సరం 42 పథకాలు పూర్తి అవుతున్నాయి. మొత్తం 65 లక్షల రూపాయలు ఖర్చు అయాయి. ఈ సంవత్సరం 15 లక్షలు ఖర్చు చేశాము. ప్రారంభం చేసిన పథకాలు ఇంకా 46 పూర్తికావల్సి ఉన్నాయి. 60 లక్షల రూపాయలు ఖర్చయింది. మరో 40 లక్షలు ఖర్చు చేస్తేగాని పూర్తికావు అన్నారు.

శ్రీ సిద్ధారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ "చిన్న చిన్న ప్రాజెక్టుల 500 ప్రాజెక్టులు క్రింద 70 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయి. అందుకు 210 లక్షల రూపాయలు ఖర్చు. జులై, ఆగస్టు నాటికి 170 లక్షలు మంజూరు చేయగలము. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ క్రింద మరో 50 వేల ఎకరాలు సాగు కాగలదు."

"రాష్ట్రం మొత్తంమీద అయిదారు పెద్ద ప్రాజెక్టులు చేపట్టాం. అయిదారు కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. పోడం పాడుతుంటే ప్రాజెక్టులు ఇంకా పూర్తికావల్సి ఉంది. మరో 11 కోట్లు ఖర్చు చేస్తే తప్ప ఇవన్నీ పూర్తికావు. రాష్ట్రం మొత్తం మీద 800 చిన్న ప్రాజెక్టులు, 8 మధ్య తరగతి ప్రాజెక్టులున్నాయి. అన్నారు".

స్వాగతోపన్యాసం

చీఫ్ ఇంజనీరు శ్రీ మల్లారెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ ఈ ప్రాజెక్టు ధైర్యం అభివృద్ధికోసం ప్రస్తుతం ఒక బుల్‌డోజరు సిద్ధంగా ఉందామని, మరో రెండు బుల్‌డోజర్లు కొద్ది రోజుల్లోనే వస్తాయనగలమన్నారు. ఎరువులు, క్రిమి నివారణ అవసరాలు అవసరమైనవాటిని సరఫరా చేయగలమని భూమి తనఖా బ్యాంకుద్వారా అప్పులు మంజూరు చేయగలం అన్నారు.

"ఈ ప్రాజెక్టుకు 1964 ఏప్రియల్‌లో స్వర్గీయ నుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. అయినా అంచనాల సర్దుబాటువల్లను, ఆయకట్టు దర్యాప్తు కోసం, ప్రాజెక్టు స్థలం మార్పువల్ల 1965 నవంబరులోగాని పని ప్రారంభం కాలేదు. ప్రభుత్వపు గ్రాంటు రావటంకూడా ఆలస్యం అయింది. ఒకప్పుడు డబ్బు లేకపోతే ఉత్తరం వ్రాసినంత మాత్రాన వరంగల్లులో ఒక బ్యాంకు రెండు, మూడు లక్షల రూపాయల వరకు సహాయం చేసింది. కట్టు నిర్మాణం ఇంకా రెండు మూడు అడుగులు పూర్తికావాలి. రెండు వైపుల కాలువల మూడు వైళ్ల వరకే ప్రభుత్వం నిర్మిస్తుంది. జూన్ 69కి పూర్తి అవుతుంది. తరువాత పోషక కాలువలు త్రవ్వుకోవలసిన బాధ్యత రైతులదే. ఒక నిర్ణీత గడువులోపుగా రైతులు కాలువలు త్రవ్వుకోకపోతే ప్రభుత్వమే ఆ పని పూర్తిచేసి రైతులవద్ద వసూలు చేస్తుంది" అన్నారు.

ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంలో ఆనకట్ట నిర్మాణం చేసిన ఇంజనీరింగ్ కంట్రాక్టర్సు నాగభూషణం కంపెనీ భాగస్థులను శ్రీ మల్లారెడ్డి ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. అంతట కంట్రాక్టరు శ్రీయుతులు వేములపల్లి నాగభూషణం, రామమోహనరావు, చెరుకూరి వెంకయ్య, గాదిరాజు రామచంద్రరావు, వేములపల్లి జెనర్జిగారలు ముఖ్యమంత్రికి నీటిపారుదల శాఖ మంత్రికి పుష్పమాలలు సమర్పించి నూతన వస్త్రాలు బహూకరించారు.

భూమితనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ ముత్తయ్య ఈ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ ఈ ఆయకట్టు రైతులకు అన్నివిధాలా భూమితనఖా బ్యాంకు సహాయపడగలదని విశదం చేసి ఈ శుభ సమయంలో ఆయకట్టుదారులకు ఆరుగురికి చెక్కులు ప్రసాదించటంకూడా జరుగుతుందని ప్రకటించారు.

తరువాత కొండూరుపాడు, అరిసెల్లపాడు గ్రామ పంచాయితీల తరపున సర్పంచ్ ముఖ్యమంత్రికి నీటిపారుదలశాఖ మంత్రికి సన్మాన పత్రాలు సమర్పించారు.

అనంతరం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కొండలరావు ప్రసంగిస్తూ "స్థానిక ప్రజ పట్టుదల పటుత్వమైన నాయకత్వం, ఉద్యోగుల శ్రద్ధ, ప్రభుత్వ ఆదరం లభించబట్టే ఇప్పటికి ఈ ప్రాజెక్టు పూర్తి అయింది. ఈ ప్రాజెక్టువల్ల మునిగిపోయే ప్రాంతాలకు నష్టపరిహారం క్రింద అరవై డెబ్బయి కేటాయించి రెవిన్యూ శాఖవారు ఆ గ్రామాలు పునర్నిర్మాణం చేయాలని సంకల్పించారు. అయినా నష్టపోయిన రైతులకుకూడా నష్ట పరిహారం చెల్లించాలి. ఈ ప్రాజెక్టు పూర్తి కావటం ఈ ఆయకట్టులోని పొలాల ఖరీదు పెరిగిపోతుంది. అయితే ధరలు పెరిగాయి కదా అని రైతులు భూమి అమ్ముకోపోతే. ప్రాజెక్టు నిర్మించిన సంకల్పం ఫలించదు. రైతులకు ప్రయోజనం కలుగదు" అని హెచ్చరించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లక్కినేని నరసయ్య ప్రసంగిస్తూ "ఖమ్మంజిల్లాలో రెండు తాలూకాలకు తప్ప ఈ ప్రాజెక్టువల్ల ప్రయోజనం ఉండదు" అన్నారు.

శాసనసభ్యులు శ్రీ శాంతయ్య ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ కాల్వను వైరా ప్రాజెక్టులోకికూడా కలపాలన్నారు.

అడవిమల్యాల, పల్లెవాడ, గొల్లగూడెం, రాజగూడెం, గ్రామాలు ఈ జలాశయంలో మునిగిపోతాయి.

ప్రాజెక్టు పుట్టుపూర్వోత్తరాలు

ఇటీవలదాకా తుమ్మల, దుబ్బులతో దుర్భిక్ష కాటకాలతో అలమటిస్తున్న ఈ అటవీ ప్రాంతం ఈనాడు జలజలపారు జలాలతో గలగల రాలు కాసుతూ అలరారగలదని ఈనాడు జరిగిన ప్రారంభోత్సవ సభలో వలువురు పేర్కొన్నారు.

20 సంవత్సరాల క్రితమే ఈ ప్రాజెక్టు సర్వే పూర్తి చేయటం జరిగిందని పనికూడా ప్రారంభం కాగలదని ఆశతో రోడ్డుకు ఇరుప్రక్కల మామిడి మొక్కలు నాటటం జరిగిందని, ఆ మొక్కలు ఈనాడు బాగా పెరిగి వృక్షాలై కాయలను పండ్లను ప్రసాదించబోతున్నాయని, స్వాగతం చెప్పిన చీఫ్ ఇంజనీయరు శ్రీ మల్లారెడ్డి వివరం చేశారు.

కృష్ణాజిల్లాలోని మున్నేరు నదికి ఉపనదిగా ఆయిన "కట్టలేరు వాగు" నీటిని ఉపయోగించుకోటానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశింపబడింది. ఈ జలాశయం ఖమ్మంజిల్లా మధిర తాలూకా అడవిమల్యాల గ్రామానికి మైలు దూరంలో హైదరాబాద్—రాజమహేంద్రవరం రోడ్డుమీద లంకపల్లి గ్రామ సమీపంలో ఈ ప్రాజెక్టు నిర్మింపబడింది. ప్రాజెక్టు చుట్టు ప్రక్కల గ్రామాలలో లంకపల్లి గ్రామం పెద్ద గ్రామం అయిన కారణాన ఈ ప్రాజెక్టుకు లంకపల్లి సాగర్ ప్రాజెక్టు అని నామకరణం చేయటం జరిగింది. దాదాపు 2 వైళ్ల పొడవు 42 అడుగులు గరిష్ఠ ఎత్తుగల సున్నపు కట్టు రెండు వైపుల నిర్మింపబడింది. నదీ భాగంలో 430 అడుగుల పొడవుగల అలుగు నిర్మింపబడింది. ఏటికి రెండు వైపులా రెండు కాలువల త్రవ్వబడ్డాయి.

ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్టుకు 76 లక్షల 55 వేల రూపాయలు ఖర్చు కాగలదు. ఇప్పటికి 46 లక్షల 26 వేల రూపాయలు ఖర్చు అయింది. త్వరలోనే నాగార్జునసాగర్ కాలువ ఈ జలాశయంలోకి విడువబడుతుంది. అప్పుడు రెండవ పంటకుకూడా అవకాశముండటనే గాక చెరుకు మొదలగు వ్యాపార పంటలుకూడా వండించవచ్చు. ఈ ప్రాజెక్టువల్ల కొండూరుపాడు, చిన్నమ్మగూడెం, తెలగారం, పౌడవరం, అడుసుమల్లిపాడు, గనేశునిపాడు గ్రామాలు సాగులోకి వస్తాయి.

కట్టలేరు వాగు

ఈ వాగు మధిర తాలూకాలోని అన్నపరెడ్డిపల్లి అడవి ప్రాంతంనుండి ప్రారంభం అవుతుంది. జలాశయం వరకు 15 వైళ్ల పొడవు, 80 చదరపు వైళ్ళు వరద ప్రాంతం ఉంది. జలాశయం తర్వాత 60 వైళ్ళు పోయి మున్నేరులో కలుస్తుంది. వర్షపాతం తక్కువగా ఉన్న వరద ప్రాంతం అడవి గుట్టల ప్రదేశం కాబట్టి నీరు పుష్కలంగా లభిస్తుంది. ఈ జలాశయంపైన లంకపల్లి ఆనకట్ట ఒక్కటి మాత్రమే నిర్మింపబడింది. ఈ జలాశయం ఆధారపడే వరద ప్రాంత నీటి పరిమాణంమీద 1370.50 మిలియను ఘనపుటడుగులు. జలాశయ పరిమాణం 436.68 మిలియను ఘనపుటడుగులు. ఇందులో తూము మట్టం క్రింద నిలువబడు వర్షపు నీటి పరిమాణం 54.78 మిలియను ఘనపుటడుగులు. పోతే ఉపయోగపడే నీటి పరిమాణం 381.90 మిలియను ఘనపుటడుగులు.

ఏటికి రెండు వక్కల చెరి ఒక తూము నిర్మింపబడింది. ఒక్కొక్క తూము క్రింద 2550 ఎకరాలు సాగులోకి వస్తాయి. ఈ ప్రాజెక్టు క్రింద సాగయే మొత్తం 5100 ఎకరాలలో 3800 టన్నుల ధాన్యం పండగలదని అంచనా.

"మొదట్లో ఖర్చు అంచనా 48 లక్షలే అయినా ఇంత అదనంగా ఖర్చు పెట్టి ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో ఈ ప్రాజెక్టు పూర్తి చేయటం ఈ ప్రాజెక్టు కింద ఇంకా ఆయకట్టు ఎక్కువ చేసి రైతులు సుఖంగా ఉండాలని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ప్రభుత్వం కాంక్షిస్తోంది. నాగార్జునసాగర్ కాలువ కూడా త్వరలో ఈ జలాశయంతో కలుస్తుంది. కాబట్టి నీరు పుష్కలంగా లభిస్తుంది. అందువల్ల ఈ ప్రాజెక్టు క్రింద అదనంగా మరో 1500 ఎకరాలు ఆయకట్టు పెరిగి మొత్తం సుమారు 7 వేల ఎకరాలు ఈ ప్రాజెక్టు క్రింద సాగుబడి కాగలదు. ఈ సంవత్సరం ఈ ప్రాజెక్టు క్రింద 1000 ఎకరాలు సాగులోకి రాగలదని ఆశించవచ్చు" అన్నారు.

సోవియెట్ నౌకల గస్తీ చర్యలు

సోమవారం రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 27 : హిందూ మహాసముద్రంలో సోవియెట్ 'నౌకాదళ' విభాగం గస్తీ చర్యలు సాగిస్తున్నదని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలపై రక్షణమంత్రి సోమవారం నాడు రాజ్యసభలో ఒక ప్రకటన చేయగలరని భావించబడుతున్నది.

ఈ విషయంపై శ్రీ రాజనారాయణ (ఎస్.ఎస్.పి.) మరి ఎనిమిది మంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానం సోమవారం సభ చర్చనీయాంశాలలో చేర్చడానికి స్వీకరించబడింది.

పత్రికల సిబ్బంది కోర్కెల పరిష్కారం

చర్చకై యజమానులకు హోమీ ఆహ్వానం

న్యూఢిల్లీ, జులై 27 : వార్తాపత్రికల సిబ్బంది కోరికల విషయంలో ఏర్పడిన వివాదం పరిష్కారాన్ని కుదుర్చడానికిగాను కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాతీ నేతృత్వంలో సమ్మె సాగుతున్న అన్ని వార్తాపత్రికల యజమానులను చర్చలకు ఆహ్వానించారు. అంతకుముందు ఆయన అఖిలభారత వార్తాపత్రికల సిబ్బంది సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు.

సంప్రదింపుల ద్వారా ఇరుపక్షాల మధ్య పరిష్కారం కుదరాలని తాము కోరుకున్నామని, అయితే ప్రతినిధులు సూచించిన ఇతర పద్ధతులను కూడా పరిశీలిస్తున్నామని ఆయన ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్.నైక్, కొల్హాట్‌కర్, కార్యదర్శి శ్రీ కె. ఎల్. కపూర్, సర్దార్‌మెంటు సభ్యుడు శ్రీ మధులిమాయేలతో చర్చల సందర్భంగా చెప్పారు.

ఆయన నేటి సాయంత్రం శ్రీ ఎస్.ఎం. జెనర్జీ, శ్రీ ఎస్.ఎం. జోషిలతోకూడా చర్చలు జరిపారు. (యు.ఎన్.ఐ.)

—:o:—

స్వరణ్‌సింగ్ మాస్కో ప్రయాణం

సెప్టెంబర్‌లో జరిగే సూచన

న్యూఢిల్లీ: జూలై 27: పార్లమెంటు వర్షాకాలం సమావేశం అనంతరం సెప్టెంబరులో రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ రష్యావెళ్ళవచ్చు. ఈయనను మాస్కో రావలసిందిగా రష్యా నాయకులు యిటీవల ఆహ్వానించారు.

కొన్ని యూరప్ దేశాలలో పర్యటించడానికి కూడా యీ అవకాశాన్ని శ్రీ స్వరణ్ సింగ్ వినియోగించుకోవచ్చు.

పెన్షన్ కోర్టులో భారత్ ప్రధాన న్యాయమూర్తి సాక్ష్యం

మార్చి 13 సుప్రీం కోర్టులో జడ్జిపై జరిగిన దాడి కేసు విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 27: దేశ న్యాయస్థానాల చరిత్రలో తొలిసారిగా నేడు భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టుకు చెందిన మరొక న్యాయమూర్తి యిక్కడి ఒక పెన్షన్స్ కోర్టులో సాక్షులుగా హాజరైనారు.

మార్చి 13వ తేదీన సుప్రీంకోర్టులో న్యాయమూర్తి శ్రీ గ్రోవర్‌పై కత్తితో మన్‌మోహన్‌దాస్ అనే 40 సంవత్సరాల వ్యక్తి చేసిన దాడికి సంబంధించిన ఈ కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ శ్రీ ఎం. హిదయతుల్లా, న్యాయమూర్తి శ్రీ గ్రోవర్ నేడు అసిస్టెంటు సెషన్స్ జడ్జి శ్రీ జి. సి. జైన్ ముందు సాక్ష్యం చెప్పారు. మన్‌మోహన్‌దాస్ పై విచారణ నేడు ప్రారంభమైంది. ప్రాసిక్యూషన్ తరపు మొదటి సాక్షిగా శ్రీ గ్రోవర్ సాక్ష్యమిచ్చారు.

తాము, ప్రధాన న్యాయమూర్తి, మరొక న్యాయమూర్తి శ్రీ సి. ఎ. వైద్యలింగం గుజరాత్ ప్రభుత్వం దరఖాస్తుపై న్యాయవాది శ్రీమతి పూర్ణిమాకపూర్ వాదన వింటుండగా, నిందితుడు పొడవాటి కత్తిరుళిని పిస్తూ వేదికపైకి దూకాడని శ్రీ గ్రోవర్ చెప్పారు.

అప్పుడు మధ్యాహ్నం 2—30 గంటలయిందని, కోర్టులో గందరగోళం ఏర్పడిందని ఆయన తెలిపారు.

దాస్ అలా దూకినప్పుడు అతని ముఖం ప్రధాన న్యాయమూర్తి వైపు ఉన్నదని, తర్వాత కొద్దిగా కుడి ప్రక్కకు తిరిగి తనకు ఎదురైనాడని ఆయన అన్నారు.

దాస్ చేతిలోనుంచి కత్తిని లాక్కోవడానికి తాము ప్రయత్నించామని, అప్పుడు పెనుగులాట జరిగి కత్తి వేదికపై పడిపోయిందని ఆయన చెప్పారు.

తనకు తలపై మూడు నాలుగు గాయాలుతగిలినవని, వివరీతంగా నెత్తురు కారడంకూడా చూశామని ఆయన తెలిపారు.

కేసులో ఋజువుకు దాఖలు చేయబడిన గుడ్డలను, తాము ఆ దాడి జరిగినప్పుడు ధరించినవిగా ఆయన గుర్తుపట్టారు.

శ్రీ గ్రోవర్‌ను ప్రశ్నలడగవలసిందని న్యాయమూర్తి దాస్‌ను కోరగా, శ్రీ గ్రోవర్ "అస్సీ అబద్ధాలు" చెప్పారని, తాను ఎవరిపైనా దాడి చేయలేదని దాస్ అన్నాడు.

శ్రీ గ్రోవర్‌కన్నా, రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను, మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని, యితర పెద్దలను తాను క్రాస్—ఎగ్జామిన్ చేస్తానని దాస్ చెప్పారు.

తన విదేశీ యాత్రలను గురించి, "విలక్షణమైన తన జీవితం"లోని విభిన్న అనుభవాలను గురించికూడా అతను మాట్లాడాడు.

కోర్టులో చేసిన ప్రకటనలద్వారా అతను సాక్షిని ప్రశ్నలడగాలని న్యాయమూర్తి అన్నప్పటికీ, నిందితుడు రాజకీయాలను గురించి, తనను గురించి మాట్లాడడం సాగించాడు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా సాక్ష్యమిస్తూ, మార్చి 13వ తేదీన జరిగిన దాన్ని గురించి శ్రీ గ్రోవర్ చెప్పిన దాన్ని బలపర్చారు. మొదట తాను నిందితుని వల్ల తమకే ప్రమాదంకలగనున్నదని భయపడ్డామని ఆయన అన్నారు.

తాము తమ బల్లపైనున్న సిరాబుడ్డిని తీసి నిందితునిపై విసర బోయి, యింతలో నిందితుడు శ్రీ గ్రోవర్‌పై దాడి చేస్తున్నట్లు కనుగొన్నామని ఆయన వివరించారు.

శ్రీ గ్రోవర్‌తో దాస్ పెనుగులాడటం చూసి, తాము ఆయనకు సహాయంగా పోయి నిందితుని కుడి మణికట్టు పట్టుకునిఅతడు చేతిలోవున్న కత్తిని నేలమీదవున్న తివాచీపై విసిరివేశామని శ్రీ హిదయతుల్లా చెప్పారు.

కేసు వివరణ జులై 29వ తేదీ కూడా సాగుతుంది.

—:o:—

విజయవాడ ప్రభుత్వ కాలేజీ ఎన్నికలు

విజయవాడ, జులై 27 : విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్.సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో నేడు కాలేజి ఎన్నికలు జరిగ

సినిమా ఆపరేటర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జులై 27 : 1968 మే లో విజయవాడలోను, 1968 జూన్‌లో హైదరాబాద్‌లోను జరిగిన సినిమా ఆపరేటర్ల పరీక్ష (13వ)లో ఉత్తీర్ణులైన వారి నెంబర్లు ఇవి :

ప్రథమ తరగతి : 133 147 247 877 487 492

ఉత్తీర్ణులు: 1 3 6 8 11 15 17 20 21 22 23 27 32 34 37 38 39 40 41 42 43 48 51 53 55 57 60 61 62 63 64 65 66 69 72 75 76 78 79 81 82 87 92 97 98 100 01 03 04 05 06 07 08 09 11 12 13 15 16 17 18 21 24 26 27 28 29 30 35 37 40 41 42 43 44 46 49 50 52 53 54 55 58 60 61 62 64 65 66 67 69 70 71 72 79 80 81 85 86 87 88 89 90 91 92 96 98 99 200 01 03 04 08 10 11 14 15 16 18 19 20 23 24 25 26 28 30 31 34 36 38 39 45 48 49 50 54 59 60 61 62 64 67 70 74 75 77 78 80 81 82 83 85 90 91 96 98 99 802 05 06 07 09 13 15 18 20 22 24 26 28 30 32 34 35 37 40 42 43 48 50 51 54 55 58 59 62 64 65 72 73 75 78 80 81 83 84 91 92 93 95 96 400 01 02 03 04 06 07 17 18 20 22 23 24 26 28 29 30 31 36 37 39 40 41 42 43 44 45 47 48 49 50 51 52 54 55 58 59 60 63 64 68 69 70 74 79 80 81 84 85 86 88 90 91 93.

మహబూబ్ అలీ మృతి

విజయవాడ, జూలై 28: రిటైరయిన జిల్లా విద్యాధికారి శ్రీ మహమ్మద్ మహబూబ్‌అలీ గుండెపోటుతో మరణించారు. ఆయనకుకొడ్డి లోఅలసుండిజ్వరంతగుల్తోంది. విజయవాడలోని జమియా మాస్కువాక్స్‌గారు ఆయన మేనేజరు. విజయవాడ ఎ. ఎం. ఇ. ఎ. కార్యనిర్వాహకవర్గ సభ్యుడు. శ్రీ మహబూబ్‌అలీకి భార్య, ముగ్గురు మగపిల్లలు, యిద్దరు ఆడపిల్లలు వున్నారు. శ్రీ మహబూబ్‌అలీ వయస్సు సుమారు 80 సంవత్సరాలుంటాయి.

"దమననీతితో కూడిన పాత వ్యవస్థ పునరుద్ధరణ జరగదు"

చెకోస్లావ్ ఉపప్రధాని సిక్ స్పష్టీకరణ: తమ కొత్త విధానంలోని కీలకాన్ని రష్యన్లు గ్రహించినట్లు లేరని వివరణ

ప్రాగ్, జులై 28:

భయోత్పాతం కల్గించే దమన నీతితో కూడిన పాతవ్యవస్థకు తిరిగి వెళ్ళడమనేది వుండదని చెకోస్లోవాకియా పోషలిస్టు సడలింపు ఉద్యమం నిర్మాతలలో ఒకరైన ఉపప్రధాని ఓటా సిక్ నిన్న ప్రకటించారు.

శ్రీ సిక్ చెకోస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "రూడ్‌ప్రావో"లో మూడు వేల పదాలుగల ఒక వ్యాసాన్ని వ్రాస్తూ, చెకోస్లావాకియాలోని కొత్త పార్టీ నాయకత్వంలో పరిణతి ఏర్పడుతుని ఎదురుచూడవద్దని రష్యాకు సలహా యిచ్చారు.

"పాత రాజకీయ వ్యవస్థ ఎంతగా అప్రతిష్ట పాలయినదంటే, మా ప్రజలలో అధిక సంఖ్యాకులు పాతవారి పాలనకన్నా ఆమోదయోగ్యం కాకుండా పోయింది. ఈ నగ్న సత్యాన్ని మా మిత్రులు అర్థం చేసుకోవాలి" అని శ్రీ సిక్ అన్నారు.

"పాత వ్యవస్థకు తిరిగి వెళ్ళడం అనేది మా పార్టీ పట్ల గల విశ్వాసాన్ని దెబ్బతీయడమవుతుంది" అని కూడా ఆయన చెప్పారు.

ఈ విషయమై ఇతర కమ్యూనిస్టు పార్టీలతో సుదీర్ఘమైన సంభాషణలు జరపాలని చెకోస్లావాక్ నాయకత్వం ఎదురు చూస్తోందని ఆయన అన్నారు.

ఇందులో మొదటి సమావేశం 11మంది సభ్యులు గల సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరోకు, చెకోస్లావాకియా నాయకులకు మధ్య వచ్చే వారంలోని చెకోస్లావాకియాలో రహస్యంగా జరుగనున్నది. ఈ సమావేశం చాలా స్వల్పకాలం మాత్రమే జరుగవచ్చు.

ఇదిలా వుండగా రుమేనియా పార్టీ ప్రధాన కార్యదర్శి నికోలాయ్‌సీసెస్కూ చెకోస్లావాకియా నైజానికి మద్దతు తెలుపడం కోసం లేఖ గురువారంనాడు ఇక్కడకు రాగలరనుకుంటున్నారు. ఆయన ఇక్కడకు వచ్చి చెకోస్లావాక్—రుమేనియా కొత్త మైత్రి ఒప్పందం కుదుర్చుకోగల రనుకుంటున్నారు.

ఉపప్రధాని సిక్ ప్రకటనతోపాటు, కొత్త సంధాన పరిరక్షించ సంసిద్ధిగా మేధావులు వ్రాసిన లేఖను కూడా రూడ్‌ప్రావో ప్రచురించింది.

"భయోత్పాతం, దమననీతి, బెత్తడి" తో కూడిన కాలం అనంతరం వచ్చిన కొత్త ప్రజాస్వామ్యీకరణ పద్ధతిలోని మౌలిక విషయాలను కూడా తమ మిత్రులు తెలుసుకోలేక పోయారేమోనని తాను భయపడుతున్నట్లు శ్రీ సిక్ వ్రాశారు.

రష్యాతో సంబంధాలు అనుల్లంఘనీయమని ఆయన తిరిగి వాగ్దానం చేశారు. గత ఏడాది చెకోస్లావాక్ కమ్యూనిస్టు పార్టీలోని మితవాదులు, సంస్కరణ వాదులకు స్పష్టత లేకుండా మాస్కో మద్దతును కోరినప్పుడు "ఇది మీ వ్యవహారం"అనిసోవియట్ పార్టీ అధినేత లియొనిడ్ బ్రెజ్నేవ్ ప్రకటించడంతో ఈ సంబంధాలకు కొత్తబలం చేకూరిన దన్నారు.

చెకోస్లావాక్ పార్టీ దేశంలో నమ్మకాన్ని కాపాడితే నైతిక విజయాన్ని సాధించినదని ఆయన చెప్పారు.

"యిప్పుడుగాని, భవిష్యత్తులోగాని, మా పరిపాలక సూత్రాలను మిత్రులపై రుద్దాలని మాత్రం మేము కోరడంలేదు. చెకోస్లావాక్ పత్రికలు సుపరిచితమైనట్లు యితే పెట్టుబడిదారీ ప్రపంచంలోని పెక్కు కమ్యూనిస్టు పార్టీలకు లనమానమైన పేర చేసికట్టుపుతుంది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమం పటిష్ఠమవుతుంది." అని శ్రీ సిక్ పేర్కొన్నారు.

నిజమైన, న్యాయసమ్మతమైన, మానవతా సంబంధమైన సోషలిస్టు సమాజాన్నే తాము నిర్మించదలచామని ఆయన స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ పాత దమన నీతిపై కాకుండా, ఆశయాలపట్ల విశ్వాసంపై ఆధార పడివుండాలని ఆయన చెప్పారు.

పార్టీకి దేశం నలుమూలలనుంచి అండదండలు

దేశభవిష్యత్తును నిర్ణయించగల అతి ముఖ్యమైన సోవియట్ చెకోస్లావాక్ అధినాయక సమావేశం దగ్గర పడుతున్న కొలదీ చెకోస్లావాకియా అంతటి నుంచి పార్టీ నాయకత్వానికి మద్దతు తెలుపుతూ పార్టీ కేంద్ర కార్యాలయానికి తామరతంపరగా సందేశాలు వచ్చినడు తున్నాయి.

పార్టీ నాయకుడు అలెగ్జాండర్ డ్యూబెక్ సంస్కరణలు కమ్యూనిజాన్ని మోవవుచ్చడం కాదని సోవియట్ నాయకులకు నచ్చజెప్పేందుకు తోడ్పడడం కోసం తాము కూడా క్రెమ్లిన్ నాయకులను కలుసుకోంటామని ఫ్యాక్టరీ కార్మికులు అడుగుతున్నారు.

ఇదిలా వుండగా సోఫియాలో బల్గేరియా నాయకులు చెక్‌పై మరొక విసురు విసిరారు. చెకోస్లావాకియాలోని "సిద్ధాంత విద్రోహ శక్తులను చెక్ నాయకత్వం తక్కువగా అంచనా వేస్తోందని వారు ఆరోపించారు. బల్గేరియన్ రష్యన్లకు తమ పూర్తి మద్దతును తెలిపారు.

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం

1 వ పేజీ తరువాయి

రని, 5 లక్షల 75వేల ఎకరాలు తొలిసారిలోనే సాగులోనికి తేవడం నిశ్చయమని అన్నారు.

కాల్వల చీఫ్ ఇంజినీర్ శ్రీ వానిరెడ్డి సూర్యనారాయణ స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ సిద్దారెడ్డి మాట్లాడుతూ, పోచంపాడు ప్రాజెక్టును ముఖ్యమంత్రి 4 వ ప్రణాళికలో పూర్తి చేయదలచారని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా 4 వ ప్రణాళికలో 30 కోట్ల రూపాయల దాకా పోచంపాడుపై ఖర్చు పెట్టగలమని సూచించారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య, శ్రీ ఎ. వాసుదేవరావు ప్రసంగించారు. నాగార్జునసాగర్ విజయం ప్రజా విజయమని, ప్రతోద్యమ విజయమని చెప్పారు.

సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ ఎ. బాల కృష్ణ అధినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి పూజలుచేసి ఆప్రిడెక్ట్‌లోని నీరు వదలారు. మంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి 10 లక్షల రూపాయల ఖరీదైన ఒక రెగ్యులేటర్‌కు, శ్రీ సిద్దారెడ్డి మరో రెగ్యులేటర్‌కు, 22 లక్షల రూపాయల ఖరీదైన చిన్న పిలూరుఆప్రిడెక్ట్‌కు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలో వర్షాభావం

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితిని గూర్చి రెండు రోజుల క్రితంవరకు తాము గణగణ వణికిపోయామని, గత రెండు రోజులుగా పడిన వర్షంవల్ల అది అంత లాభకారిగా ఉన్నా లేకపోయినా కొంతవరకు ఫరవాలేదని భావం కలిగిందని, నిండబడి నీరు త్రాగే అవకాశం కలిగిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి మూసి అయకట్టు దగ్గర రైతులు సభలో చెప్పారు.

కేంద్రం కొంతవరకు సహాయం చేసిందని, ఇంకా కొంత సహాయం చేస్తుందనే ఆశ ఉన్నదని చెప్పారు. శ్రీ వావిలాల చెప్పినట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అవతరణ ప్రజా ఉద్యమ ఫలితమేనని, చైతన్యవంతమైనటువంటి, జాగ్రతమైనటువంటి ప్రజా కార్యనిర్వహణలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండేట్లు హెచ్చరించడం అవసరమేనని అన్నారు.

అయితే ఎవరూ నిద్ర పోకూడదని, ప్రజలుకూడా ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ప్రభుత్వ మందకొడితనం ఏదైనా ఉంటే వదిలించారి గాని పట్టులు మాత్రం పీకరాదని అన్నారు.

పోలీసులు పటుకు దూరంగా ఉండాలని ముఖ్యమంత్రి తమత్కారంగా చెప్పారు.

ఋణ బాధ

వ్యక్తులకేకాక ప్రభుత్వానికికూడా తెచ్చుకొన్న ఋణాలపై చెల్లించే వడ్డీ బాధ ఎటువంటిదో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వేర్కొన్నారు.

నల్గొండజిల్లాలోని ఈ ప్రాజెక్టుపైన పెట్టిన డబ్బు రూ. 150 కోట్లు అవుతుందని, ఏటా దీనిపై రాష్ట్రప్రభుత్వం కేంద్రం ఇవ్వవలసినదానికి వడ్డీగా రూ. 14 కోట్లు చెల్లిస్తున్నదని, ఇందులో రైతులు సహజమైన సంతు మాత్రమే ప్రభుత్వానికి ఇస్తున్నారని గ్రహించాలన్నారు. అయితే రైతుల గాదెలో మటుకు నిండిన ధాన్యం నిజమైన దాను ఇందులో వేదులేదని అని రైతులకు మటుకు గాదెలు నింపుతూనే ఉన్నదని అన్నారు. రైతును నమ్మి పాలం సాగుకు డబ్బు ఇస్తే రైతు మళ్లీ చెల్లించకుండా ఉన్న సందర్భాలు చాలా అరుదేనని, నమ్మకద్రోహం జరుగలేదని అన్నారు.

ఈ ప్రాజెక్టును గూర్చి అనవసరపు తగాదాలు ఇరుగుపొరుగు వారిమధ్య రాకపోయి నట్లయితే ఈపాటికి అక్కడినుంచి విద్యుచ్ఛక్తికూడా ఉత్పత్తి అవుతూ ఉండేదని, 'సత్యమేవ జయతే' అనే ధర్మ సిద్ధాంతంలో తమకు పరిపూర్ణ విశ్వాసం ఉన్నదనీ, ఆంధ్రుల వాదం ధర్మయుతమైనదని, తుదకు ఆంధ్రుల వాదం జయించగలదని పార్లమెంటు మధ్య ప్రకటించారు.

ముఖ్యమంత్రి 60వ జన్మదినోత్సవ సందర్భంగా అక్కడకు సమీపాన వెంకటాపురం గ్రామస్థులు రైతులు బహుకరించారు.

అన్నదానం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి 59 సంవత్సరాలు నిండిన సందర్భంలో హుజూర్‌నగర్ తాలూకాకు మూసి ఆప్రిడక్టు ద్వారా నీరు వదలిన సందర్భంలో నిన్నరాత్రి మూసి ఆప్రిడక్టు దగ్గర నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ ఎం. చంద్రమౌళిరెడ్డి, అక్కడికి వచ్చిన రైతులకు, జనానికి అన్నదానం జరిపించారు. ముఖ్యమంత్రి కొందరికి తమ చేతితో భోజనాన్ని అందచేశారు. ఇట్టి శుభ సమయంలో అన్నశాంతి, భూతదృష్టి జరగడం సమంజసంగా ఉందని ముఖ్యమంత్రి సంతోషంతో చెప్పారు.

హుజూరునగర్ ప్రజలు చాల మంచివారని, కష్టించి పనిచేసేవారని, కొన్ని సందర్భాలలో తమ పల్నాటి ప్రజలను పోలినవారని, అట్టి వారు అప్పుడప్పుడు తగాదాలపై దృష్టి మళ్లిస్తుండడం అలవాటయిందని, ముఖ్యమంత్రి అన్నారు. అయితే రైతులు ఎన్నికల ముందు ఏదో ఒక నెలరోజులు తప్ప మిగతా కాలంలో రాజకీయాల జోలికి పోరాదని, వారి శక్తియుక్తులన్నీ సస్యాభివృద్ధికి వినియోగించి తమను, దేశాన్ని ఉద్ధరించి ప్రపంచానికే ఆదర్శమైన రైతాంగంగా కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించాలని హితవు చెప్పారు.

—:o:—

మద్రాసు, జూలై 28: మద్రాసువెంబులీ ఆంగ్లదినపత్రిక మాజీ తాత్కాలిక సంపాదకుడు శ్రీ ఎ. ఎ. నాయర్ నిన్న ఉదయం ఇక్కడ తన 71వ ఏట మృతి చెందారు.

వోటింగు హక్కు

(వ పేజీ తరువాయి

పి. నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది మాట్లాడారు. 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారందరికీ వోటు హక్కు ఇవ్వడానికి ఆయన సముఖత వ్యక్తంచేస్తూ, అదే సమయంలో 75 సంవత్సరాల వయస్సు వచ్చిన వారి వోటు హక్కు రద్దు చేయాలని తాను కోరుతున్నానన్నారు.

భారత్‌లో రాజకీయవేత్తలు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయరని, నేడు మన దేశంలో వయస్సు పైబడిన వారే మంత్రి పదవులకు ఎక్కువగా అర్హులుగా భావించబడుతుండడం మన అనుభవమని, దీనిని అరికట్టాలని ఆయన అన్నారు. (యు. ఎస్. వి.)

షేక్ అబ్దుల్లాకు సింహళం ఇస్లామిక్ మహాసభ ఆహ్వానం

కొలంబో, జులై 27 : లగన్టు మధ్య కాలంలో జరిగే సింహళ ఇస్లామిక్ సోషలిస్టు సంఘటన సమావేశానికి హాజరు కావలసినదిగా షేక్‌అబ్దుల్లాకుఆహ్వానంవచ్చింది.

షేక్ అబ్దుల్లా ఈ ఆహ్వానాన్ని ఆమోదించినట్లు ఈ ఫ్రంట్ ఉపాధ్యక్షుడు శ్రీ ఐ.ఎ. కాదర్ చెప్పారు.

WANTED

అగ్రికల్చర్ డిపార్టుమెంటులో అగ్రికల్చర్‌పీల్డు మ్యాన్ II (రోడుగను, ఫ్రాస్ట్ యిస్ట్రక్టర్లు గను పనిచేసే వారికి 18 నుండి 130/- రూ. నుండి 180/- రూ. వరకు జీతము సంపాదించుటకు శిక్షణపొందేనిమిత్తం ఆంధ్రప్రదేశ్ మద్రాస్ గవర్నమెంటులు జరుపు పరీక్షలకు Vth ఫారం, SSLC HSC, మరియు మెట్రిక్యులేషన్ ఫేలుకాక ఫెయిల్‌అయిన మరియు 23వేండ కు మించకుండ వుండు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగం గ్యారంటి గవర్నమెంటు స్కూలర్‌షిప్ మరియు హాస్టల్ వసతులుగలవు. ట్రయినింగు కాలము కనిష్ఠము 6 నెలలు. ప్రాస్పెక్టస్సు మరియు అప్లికేషన్‌లకుగాను రు. 2/- లు M. O. చేయవలెను. అప్లికేషన్‌లు సంపుటకు ఆఖరు తేది : 21—8—1968.

K. Nagabhushanam B.E., Principal, S.C. Engineering College, Bellary, Phone No. 507. Registered by the Government

సవరణ

25—7—68తేది ఆంధ్రపత్రిక ఎడమవైపు పానల్‌లో ప్రకటించిన వాణి సాహిత్య పబ్లిక్ 11 వ కీ సొల్యూషన్‌లో అడ్డము 22 వ "బుద్ధి" అని సవరించి చదువుకొనగలరు.

ఏజంట్లు కావలెను

మా 1969 వ సంవత్సరం బొమ్మల క్యాలండర్లకు అనుభవము కల ఏజంట్లు కావలెను. వివరములకు

South India Calendar Agencies, Main Road, Chirala (A. P.)

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50 (1) కోక్కోకశాస్త్రం (2) సుఖ తత్త్వ (3) మంచిన పద్యములు (4) 84 ఆసనములు (5) రహస్య పోటో ఆల్బం. బక్కెక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS, (WAT-7) Beat No. 13, Aligarh.

1968_69 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద మీ పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు సంవత్సరం ముఖ్య సంఘటనలు ఆనగావ్యాపారంలో లాభనష్టాలు, సర్వీసులో ప్రమోషన్ & ట్రాన్సఫర్లు, పిల్లల జననం, వివాహం, ముఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రములకు శాంతిచేసుకొను విధానములు రు. 1—25 లకే పంపెదము. పోస్టేజి అదనం. ఒకదఫా మాచిన తృప్తి చెందగలరు.



Pt. DEV DUTT SHASTRY
Raj Jyotshi, (MAP) P.B. 86
JULLUNDER CITY.

చాంపియన్ పెన్ వాడండి!

చక్కని దస్తూరికి కడుచక్కనిదని దేశమంతటా ప్రఖ్యాతి చెందింది!



గుజరాత్ ఇండస్ట్రీస్ (ప్రై) లి.
4-1-704 బాంబాగ్ రోడ్, హైదరాబాద్. ఫోన్ : 45008

దినఫలం

మాసిక వ్యవహారాలు : జులై 29 సోమవారం సాయంత్రం గం. 5—0 వరకు తిథి మంచిదికాదు, తరువాత మంచిది. ఉదయం గం. 9.15 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 30 మంగళవారం సాయంత్రం గం. 4.6 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు : జులై 29 సోమవారం సాయంత్రం గం. 5—0 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 9.15 వరకు నక్షత్రం మంచిదికాదు. (ధ్వజయోగం మంచిది) తరువాత సౌమ్యం(శ్రీవత్స యోగం మంచిది) 30 మంగళవారం సాయంత్రం గం. 4.6 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం గం. 9.7 వరకు నక్షత్రం సౌమ్యం (ధారియోగం మంచిది) తరువాత మంచిది (సౌమ్యయోగం మంచిది)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం : జులై 29 : ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు శ్రమమీద నెరవేరతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మార్పుకు సమిత్తం ప్రయత్నం చేయడానికి ఇది సమయంకాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కావచ్చును.

29_7-1968 సోమవారం
శకం. 1890 శ్రావణ మాసం 7

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యా వైద్యానికి రంగాల్లో మీ కృషి ఫలించగలదు. బంధుమిత్రులను కలుసుకుంటారు. అన్ని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

సామాన్యమైన విషయాలకూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలు క్రమమీద ఫలిస్తాయి. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం బాగా ఉండదు.

మిథునం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఎక్కువ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆర్ద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు. ప్రయోజనంగల సమావేశాలు ఏర్పడతాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. విందు కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో ఏవరినీ విశేషంగా నమ్మడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తిచేయడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. మూలస విషయాలను తెల్సుకుంటారు. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకుంటారు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. అనూరాధా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్టుగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

మకరం

కొన్ని వ్యవహారాల్లో మీకు క్రమపడినా ప్రయోజనం ఉండదు. వ్యాపారంలో నిదానమే విశేషంగా నమ్మి వ్యవహరించడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. విందు కాలక్షేపాల్లో పాల్గొంటారు. శతభిషా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

మీకు కష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. ప్రయాణాలు క్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. రేవతి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

థాయ్‌లెండ్‌లోని అమెరికా స్థావరంపై గెరిల్లాల దాడి

చైనా, రష్యా ఆయుధాల ప్రయోగం: ముగ్గురి మృతి : రెండువిమానాలధ్వంసం

ఉడోర్న్ థాని, థాయ్‌లాండ్, జూలై 28:

ఉడోర్న్ విమాన స్థావరంపై మొన్న రాత్రి జరిగిన దాడిలో చైనాలో తయారైన ఆటోమాటిక్ రైఫిళ్ళను, రష్యాలో తయారైన చేతి బాంబులను ఉపయోగించినట్లు అభిజ్ఞవర్గాల వారు తెలియజేశారు.

దాడి చేసిన ఆక్రమ ప్రవేశకులు ఇద్దరు ఆటోమాటిక్ రైఫిళ్లను, తొమ్మిది బాంబులను వినియోగించి కాల్పులు జరిపారు.

ఒక ఆక్రమ ప్రవేశకుడు గ్రెనేడ్‌ను, అంతకుముందు అధికారిత్వ వస్త్రధారులు స్థావరంపై గెరిల్లాలు జరిపిన దాడిలో ఇద్దరు తెల్లవారిని, ఒక థాయ్ పౌరుడు మరణించారు. మరణించిన ముగ్గురు అమెరికన్లు. మరణించిన థాయ్ పౌరుడు గార్డుగా పనిచేస్తున్నట్టు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

ఈ స్థావరాన్ని కల్గివున్న థాయ్ వైమానిక దళానికి, అందు నున్న అమెరికా వైమానిక సిబ్బందికి యిచ్చిన హెచ్చరిక సమయంగా ఇది ఉంది. థాయ్‌లెండ్‌లోని అమెరికా దళాలపై కమ్యూనిస్టు గెరిల్లాలు దాడి చేయడం ఇదే మొదటిసారి.

ఆక్రమ ప్రవేశకులు నిర్దేశించిన లక్ష్యాలు ఎవరికీ తెలియలేదని అధికార వర్గాలవారు అన్నారు.

థాయ్, అమెరికా భద్రతా దళాలవారు చేతి బాంబులు, రైఫిళ్లకులోనూ అయిదు నిమిషాలు కాల్పులు జరిపారు.

ఆక్రమ ప్రవేశకులు ఎక్కడికి వెళ్లారో తెలియలేదు. అక్కడినే తమకు చేతి బాంబులు విసిరారు.

ఇదిలా వుండగా అనేకమంది అమెరికా వైమానికులు చేతి బాంబులు విసిరారు, కాల్పులు జరిపారు. ఇవి కేవలం కాల్పులు మాత్రం జరిపారు.

ఈ స్థావరాన్ని కల్గివున్న థాయ్ వైమానిక దళానికి, అందు నున్న అమెరికా వైమానిక సిబ్బందికి యిచ్చిన హెచ్చరిక సమయంగా ఇది ఉంది. థాయ్‌లెండ్‌లోని అమెరికా దళాలపై కమ్యూనిస్టు గెరిల్లాలు దాడి చేయడం ఇదే మొదటిసారి.

బాంకాక్‌లో థాయ్ ప్రభుత్వ యూజమాన్యం క్రింద ఉన్న అయిదు స్థావరాలలో ఉడోర్న్ ఒకటి. ఇప్పుడుండే అమెరికా విమానాలు ఉత్తర, దక్షిణ వియత్నాంలోని గెరిల్లా స్థావరాలపై బాంబింగ్ దాడులకు తరలివెళతాయి.

సుభిక్షమైన పంటలకోసం రైతులు కనే కలలు

coromandel gromor

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

భారతదేశంలో తయారవుతున్న అత్యధిక పోషకశక్తిగల రసాయనిక ఎరువు—వాడుటవలన నిజమగును.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారిచే, నిశాఖపట్నంలో భారీ ఎత్తున నిర్మించబడిన ఆధునిక ఎరువుల ఫ్యాక్టరీలో తయారుచేయబడుచున్న గ్రోమోర్ ఎరువులు, రైతులకు సకాలంలో, సమృద్ధిగా సరఫరా చేయబడుచున్నవి. ఈ సదవకాశాన్ని రైతులు ఉపయోగించుకొని అధిక పంటలు పండించగలరు.

ఈబోర్డును ప్రదర్శించు డిస్ట్రిబ్యూటర్ల వద్ద రైతులకు కావలసినగ్రోమోర్ ఎరువులు దొరుకును.

coromandel gromor — కోరమాండల్ గ్రోమోర్ ఎరువులు

coromandel fertilizers — కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్.

ట్రైయినింగ్

నెలకు రు. 120 నుండి రు. 220 జీతముగల టెలిఫోన్ ఆపరేటర్లు గను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగను P.U.C, H.S.C, S. S. L. C & Matric Passed or failed (Boys & Girls) కు శిక్షణ యివ్వబడును. రు. 1 ఎం. ఓ. పంపిన ప్రాస్పెక్టస్ అప్లికేషను ఫారము అడ్మిషనుకు పంపబడును.
Principal, B. T & T. T. College, Brodipet, Guntur-2. (Govt. Regd)

హో మి యో ప తి

ఇంగ్లీషులోపతిలుగలవారును హోమియోపతి వైద్యంపై పస్టల్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకుగా ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదింప సందేహములగుట కును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ప్రింగర్సువీధి, మద్రాసు—1.

పాదాలలో మేకులా?
చింతపడవద్దు
పాదాలలోని మేకులను వేళ్లతో పోగొట్టి స్వస్థత పొందుడు.
వెల రు. 3/-
స్టాకుగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి. నెం. 300, 19, కుమరప్పనుదరి వీధి, (కురుగన్ టాంక్ పోలీసు స్టేషను దగ్గర) మద్రాసు—1. ఫోన్: 37533.

పార్వతీపురం మునిసిపాలిటీ
టెండరు నోటీసు
పార్వతీపురం మునిసిపల్ ఏరియాలో సుమారు రు. 18,000/— విలువగల రోడ్లు వేయుట మొదలగు పనులను జరిపించుటకుగాను సీలువేసిన టెండర్లు తేదీ 17—8—68 సా. 4 గంటలు లోగా కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజున సాయంత్రము 4.05 గంటలకు శ్రీకటారీ వారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గానిపోజరుకాబడిన కంట్రాక్టరుల సమక్షమున తెరువబడును.
తదితర వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.
శ్రీ కటారీ
పార్వతీపురం తేదీ 23—7—68.

ప్రకటన
The Civil Engineering College, Machlipatnam (Regd.)
స్థాపితము: 1955. పోస్టుబాక్సు నెం: 33
కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములచే బి. ఇ. డిగ్రీకి సమానముగా పరిగణింపబడిన ఈ దిగువకోర్సులకు దరఖాస్తులకోరబడుచున్నవి
A. M. I. E (India) Studentship, Section A, Section B, Civil & Mechanical and Aeronautical Engineering ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ప్యాసైన వారికి, P.U.C. ప్యాసైనవారికి, పదివిన వారికి, 7వ ఫారం ప్యాసయినవారికి, బి. యస్సీ. మొదటిసంవత్సరంప్యాసయినవారికి, బి. యస్సీ. ప్యాసయినవారికి, పదివినవారికి, ఎల్. సి. ఇ ఇత్యాదులు ప్యాసయినవారికి తగిన ప్రత్యేక కోర్సులు గలవు. హాస్టుపరీక్షా ఫలితములు. పది సంవత్సరములు పైగా ప్రభుత్వగుర్తింపుగలదు. ఇండియాలోని 11 రాష్ట్రములకు చెందిన విద్యార్థులు ఈ సంస్థలో గలరు. హాస్టలు వసతులుగలవు. ప్రాస్పెక్టసు అప్లికేషను ఫారములకు: ప్రిన్సిపాల్ గారికి రు: 1—50 లు M. O. పంపవలెను.
యస్. టి. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు నెంబరు: 100
"సరంబూరునందు 1వ క్లాసు (మూడు అంతస్తులుగల) సిబ్బంది నివాస గృహములు 48 యూనిట్లు నిర్మించు పని"కై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 28—8—1968 తేదీ సా. 3 గంటలవరకు అందుకొనబడి, అదే దినము (28—8—68) సా. 3—30 గంటలకు తెరువబడును. కంట్రాక్టు సుమారు విలువ రు. 2,48000 టెండరు ఫారము ఖరీదు రు. 10.30 (పది రూపాయల పదియలు ముప్పది పైసలు) సేల్సుటాక్సుతోసహా చేరిన మొత్తమును డివిజనల్ సెక్రెటరీ, దక్షిణ రైల్వే, మదరాస్—3 లేక దక్షిణ రైల్వేమీది ఏ స్టేషన్ మాస్టర్‌నయినా చెల్లించి పొందిన రసీదును టెండరు ఫారము కొరకై పంపు అభ్యర్థనకు జతపరచి పంపవలెను. (ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు)
ఈ ఫారములు తేది 24—8—1968 సా. 3 గంటలవరకు మాత్రమే జారీచేయబడును.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
కీ మాన్షన్, మదరాస్ సెంట్రల్, తేది 24—7—68. మద్రాసు—3.

లాభదాయకం అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.
కొద్ది పెట్టుబడితో స్వాతంత్ర్యకాలకంగానూ, సహాయ పరిశ్రమగానూ లఘు పరిశ్రమ ప్రారంభించదలచుకున్నవారు 'అధునాతన కుటీర పరిశ్రమలు' అను తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవారి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిసరుకులు, యంత్రాలు వాయిదాలవద్దలని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వసహాయం పగైరా మొన్నీ విషయాలు దీనిలో వున్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుడ్డ బైండ్ ప్రతిలో రూ. 15—50, తపాలా ఖర్చు రూ. 2—00. ఇతర ప్రతులు: ఇంగ్లీషు, మరాఠీ రూ. 15—50. హిందీ రూ. 16—00. గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ. 13.
COTTAGE INDUSTRY (AJP-64) P.B. 1262, Behind Recruiting office, Near Red Fort, Subhas Marg, Delhi.6. Telephone 262835.

కర్నూలు జిల్లాలో అనావృష్టి పరిస్థితి

శాసనమండలి అధ్యక్షునికి జిల్లా కలెక్టర్ నివేదన: రెవిన్యూమంత్రి పర్యటన కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జులై 27:

కర్నూలుజిల్లా దాదాపు అనావృష్టి పరిస్థితిని ఎదుర్కొంటున్నదని జిల్లా కలెక్టరు శ్రీ ఓ. ఎం. రావు శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డికి మొన్న కర్నూలులో తెలియజేశారు.

ఇంతవరకు మంచి వర్షాలు కురియకపోవడం వల్ల రైతులు వేసే కార్యక్రమం ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. ఎక్కడైనా పైరులు వేస్తే పైరులు ఎండిపోతున్నాయనికూడా కలెక్టరు వివరించారు.

ఇప్పుడు వర్షాలు కురిసినా సంతృప్తికరంగా పండే అవకాశం లేదని, పైరులు రెండు నెలలు ఆలస్యమైనాయని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ లక్ష్మీకాంతరెడ్డి తదితరులు శాసనసభ అధ్యక్షునికి వివరించారు.

జిల్లాలో, సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని 40 లక్షల వ్యయంతో కూడిన పనులు చేబూనడం జరిగిందని, 20 లక్షల రూపాయల మేరకు పనులు పూర్తి అయినాయని కలెక్టరు తెలియజేశారు.

పరిస్థితిని తెలుసుకోవడానికి రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ, నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం, నందికొట్కూరు తాలూకాలలో ఆగస్టు మూడు, నాలుగు, అయిదవ తేదీలలో పర్యటిస్తారని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ బి.ఎం. రావు, పరిషత్ అధ్యక్షుడు శ్రీ లక్ష్మీకాంతరెడ్డి పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి, శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి, కె. మాదన్న, శ్రీ ఎం. రఘురామరెడ్డిలు శ్రీ రంగారెడ్డికి మొన్న సాయంత్రం కర్నూలు చేర్చిన సందర్భంగా ఘనంగా స్వాగతం ఇచ్చారు. పురప్రముఖులు నాయకులు ఆయనను పుష్పమాలాంకృతుని చేశారు.

ఆయన నేడు బయలుదేరి తిరుపతికి వెళుతున్నారు.

—:o:—

అదిలాబాద్‌లో అనావృష్టి

శిస్తు వసూలు నిలుపుదల చేయాలని శ్రీ రాజమల్లు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 27 : చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ రాజమల్లు, చెన్నూరు సమితి అధ్యక్షులు శ్రీ కె. గోపాలరావులు మొన్న రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజును కలుసుకుని అదిలాబాద్ జిల్లాలోగల అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా భూమిశిస్తు వసూలును వాయిదా వేయాలని కోరారు.

వర్షాలు కురియని కారణంగా నాట్లు వేయడం ఆలస్యమైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. పైరులు దెబ్బతిన్నాయన్నారు.

జిల్లా కలెక్టరుసంచి నివేదిక రాగానే అవసరమైన సహాయం చేస్తామని రెవిన్యూ మంత్రి వాగ్దానం చేశారు.

—:o:—

ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 27 : చనిపోయిన పదవీ విరమణ చేసిన, అశక్తులయిన ఉపాధ్యాయుల కుటుంబాల సంక్షేమంకోసం రాష్ట్రప్రభుత్వం నిధిని ఏర్పాటుచేసింది.

చనిపోయిన తదితర రకాలకు చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఈ నిధినుంచి ఆర్థిక సహాయం చేస్తారు.

దరఖాస్తులు జిల్లా విద్యా శాఖ అధికారుల వద్ద లభ్యమవుతాయి. జులై 31వ తేదీలోగా దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపాలి. వారు వీటిని హైదరాబాద్ ఉపాధ్యాయుల జాతీయ సంస్థ కార్యదర్శికి పంపుతారు.

—:o:—

లంచం పుచ్చుకున్న ఆరోపణపై డాక్టర్ బర్తరఫ్

హైదరాబాద్, జులై 27 : అవినీతి ఆరోపణంపై రోగి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ నైనమ్ ఉల్లాను బర్తరఫ్ చేశారు.

ఆసుపత్రిలో రోగులను చేర్చుకోవడానికి లంచాలు తీసుకున్నాడని ఆయనపై ఆరోపణలు.

అవినీతి నిరోధక శాఖవారు కేసు దర్యాప్తు చేశారు.

జూనియర్ కాలేజీల్లో లెక్చరర్లనియామకం

ప్రభుత్వ విభాగంపై ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 27: 1969—70 విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కానున్న రెండు సంవత్సరాల ఇంటర్మీడియేట్ కోర్సు విషయమై ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలవల్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం చేసిన ఆందోళన వెలుబుచ్చారు.

శ్రీ రామబ్రహ్మం నేడొక పత్రికా ప్రకటన చేస్తూ జూనియర్ కళాశాలలో నియమించబడే అధ్యాపకుల విషయమై గురువారం శాసనమండలిలో విద్యా మంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వం యిచ్చిన హామీలకు విరుద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

"జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా బహుశాస్త్ర పోధక, హయ్యర్ సెకండరీ పాఠశాలలలోని, పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులను నియమించగలమని యిది వరకు ప్రభుత్వం హామీ యిచ్చింది. అయితే యిప్పుడు మొదటి, రెండవ తరగతి పోస్టు గ్రాడ్యుయేట్‌లను అయిదు సంవత్సరాలు పైబడిన సర్వీసుకల మూడవతరగతి పోస్టు గ్రాడ్యుయేట్లను మాత్రమే జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

"బహుశాస్త్ర పోధక, హయ్యర్ సెకండరీ పాఠశాలల్లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులను, భాషా పండితులను నిపుణులైన అధ్యాపకులను జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా తీసుకొనాలని, మామూలు హైస్కూళ్లలో పనిచేసే పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులను జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా నియమించే అంశం పరిశీలించాలని, బి. ఇడి. ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులనే జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా నియమించాలని ఉపాధ్యాయుల సంఘం ఒక నివేదిక సమర్పించింది.

"ఇంటర్మీడియెట్ తరగతిలో 100 మంది విద్యార్థులు వుండాలని షిఫ్టు పద్ధతి ప్రవేశపెట్టాలని ఎన్నో కొన్ని బహుశాస్త్ర పోధక పాఠశాలలనే జూనియర్ కళాశాలలుగా మార్చాలన్న నిర్ణయాలు ఆందోళన కలిగించేవిగా వున్నాయి. వీటి పరిశీలనకై ఆగస్టు 8, 9 తేదీలలో యర్సాటు చేసిన సమావేశం విస్తృత ప్రాతిపదికపై జరుగుతుంది కోరుతున్నాను"అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

దేశాభివృద్ధికి విజ్ఞాన వినియోగం

విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మంత్రి నారాయణరెడ్డి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 27: ఉన్నత విద్యాభ్యాసం, ప్రత్యేక శిక్షణ కోసం విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులు అభ్యాసం పూర్తికాగానే స్వదేశానికి తిరిగి వచ్చి, దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వానికి తోడ్పడడం అత్యంత అవసరమని నేటి సాయంత్రం యిక్కడ రాష్ట్ర ఎగుమతుల అభివృద్ధి, వాణిజ్యశాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థులకు ఏడ్కోలు చెప్పడానికి (సెండ్ ఆఫ్) సంస్థ అధ్యర్యంలో రిట్జ్ హోటల్‌లో ఏర్పాటయిన సభలో మాట్లాడుతూ శ్రీ నారాయణరెడ్డి పై విధంగా చెప్పారు.

ఈ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ నారాయణరెడ్డి యీ సందర్భంలో దేశంలో వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను విద్యార్థులకు గుర్తు చేశారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న తీవ్ర క్షామ పరిస్థితులను, దేశ ఆర్థిక వ్యవస్థను ఎంతగా కృంగ తీసినవో ఆయన వివరించారు. ఈ ఇబ్బందులను ఎదుర్కొంటూ ఆర్థిక పురోగతిని సాధించడానికి ఉన్నత శిక్షణే సాధనమని, ఉత్తమ విద్యా భ్యాసం పొంది వచ్చే నిపుణుల, మేధావుల తోడ్పాటు ప్రభుత్వానికి చాలా అవసరమని మంత్రి చెప్పారు. స్వయం సమృద్ధిని దేశానికి సంపాదించిపెట్టడంలో వారి పాత్ర ప్రధానమైనదని ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలం విదేశ సహాయంపైన ఆధార పడడం శ్రేయస్కరం కాదన్నారు.

విదేశాలకు వెడుతున్న విద్యార్థుల తరపున శ్రీ పార్థసారథి ప్రసంగించారు. ప్రారంభంలో ("టోస్టింగ్") తరపున శ్రీ జి. ఎస్. నరసింహస్వాగతం చెప్పారు.

ప్రయాణీకుల సౌకర్యాలకు పచ్చీడు రు 36 లక్షలు ఖర్చు

దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 27: రైల్వే వినియోగదారుల సౌకర్యాల నిమిత్తం, వచ్చే సంవత్సరం రు: 36 లక్షలు ఖర్చు పెట్టడానికి దక్షిణ మధ్యరైల్వే నిర్ణయించింది.

ఇందులో ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలపైన రు: 19 లక్షలు, క్రొత్తగా చేపట్టే పథకాలపైన రు: 17 లక్షలు ఖర్చు పెడతారు.

ఈ విషయాలను నేడు దక్షిణ మధ్య రైల్వే ఆర్థిక సలహాదారు శ్రీ ఎం. ఎ. అల్వర్ రైల్వే వినియోగదార్ల సౌకర్యాల సంఘ సమావేశంలో మాట్లాడుతూ వెల్లడించారు.

1967—68, 68—69 సంవత్సరాలలో సమకూర్చిన సౌకర్యాలు, వాటి కొరకు చేసిన ఖర్చుల వివరాలు ఆయన సంఘస్థులతో పేర్కొంటూ, దక్షిణ మధ్య రైల్వే 757 స్టేషన్‌లలోను సుమారు 380 స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు 1969 ఏప్రిల్ నాటికి సమకూర్చగలమని చెప్పారు. ఈ సంవత్సరం అదనంగా 30 స్టేషన్‌లలో విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

—:o:—

వరంగల్ డివిజన్ వాణిజ్య పన్నుల కార్యాలయం

హైదరాబాద్, జులై 27 : హైదరాబాద్‌లోని పరంగల్ డివిజన్ కమర్షియల్ టాక్సు డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని తరలిస్తున్న కారణంగా ఖమ్మం పరంగల్ డివిజన్ కమర్షియల్ టాక్సు, డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఆగస్టు రెండవ తేదీనుంచి మూసివేస్తారు. ఆగస్టు నెల తేదీనుంచి ఆ కార్యాలయం వరంగల్లులో పనిచేయడం ప్రారంభిస్తుంది.

ఉస్మానియాలో టాగూర్ ఆడిటోరియం

రాష్ట్రగవర్నర్ చే ప్రారంభం

హైదరాబాద్, జులై 27: 15 లక్షల రూపాయలు ఖర్చుతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్మించినటాగూర్ ఆడిటోరియంను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆడిటోరియంలో 12 వందల మంది కూర్చొనడానికి స్థానాలున్నాయి.

ఈ ఆడిటోరియం లలీంద్రనాథటాగూర్‌ను గుర్తుకు తేవడమేగాక, ఆడుకోవడానికి వేదిక, పాటలు, నృత్యాలు, నాటకాలను ప్రోత్సహించడానికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రకటించారు.

యు. ఎస్. ఐ. వార్తా సంస్థ యిలా తెలియ జేస్తున్నది. ఈ ఆడిటోరియంలో 35 మిల్లీమీటర్ల సినిమా ప్రొజక్టర్ కూడా అమర్చబడింది. దేశంలో యీలాంటి లఘు నిడివైన ఆడిటోరియం యిదేనని చెప్పబడుతున్నది.

—:o:—

హైదరాబాద్, జులై 27 : బళ్లారి జిల్లాలో 521 మందికి స్టెరిలైజేషన్ చేశారు. 119 మంది మహిళలు పర్మనెంటు కాలుజు నియంత్రణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిధుల ద్వారా, హరికథల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ రాష్ట్ర ఎన్నికల ఈసారి ... తమిళ తాత్కాలికులకు బహుమతులు ప్రదానం చేస్తున్నప్పుడు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని పరిశీలించారు.

జాతి సమైక్యతకు బాషా ప్రయుక్త విభజన హానికరం

తిరుపతి సభలో మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

(స్వకీయ విలేఖరి)

ఉరవతి, జులై 27 : దేశ సమైక్యతకు కేంద్రం చేసిన బాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన వాంఛనీయం సమకూర్చిందని మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ గంగప్ప అన్నారు. అయిదువేల సంవత్సరాలనుంచి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు యిబ్బంది కలిగింది. భారత్ అంతా ఒకటిగా ప్రవర్తించాలని గోపరించేదని డాక్టర్ గంగప్ప అన్నారు.

విజయలక్ష్మి అనే గజాన్ని శ్రీ వెంకటేశ్వరునికి సమర్పిస్తున్న సందర్భంగా నిన్న సాయంత్రం జరిగిన ఉత్సవసభలో ఆయన ప్రసంగించారు.

రాష్ట్రాల పునర్విభజనవల్ల ప్రజలలోగల విశ్వాసాలు దెబ్బతినలేదన్నారు. ఆంధ్రులను సోదరులుగా మైసూరు వారు భావిస్తున్నారు. అఖిల సంఘాలు శత్రుత్వం వస్తున్నాయన్నారు. ఆంధ్రులకు కన్నడులకు ఉభయ సామాన్యమైన సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. రెండు భాషలలోను 60 శాతం గ్రంథాలు ఒకేరకమైనవని ఉన్నాయి. దక్షిణాదిన సమైక్యత పాటింపబడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

మైసూరు అటవీశాఖమంత్రి శ్రీ ఆలూరు హనుమంతప్ప తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షునికి సమాధానం అప్పగించారు. మైసూరు మహారాజుల ప్రభుత్వానికి ప్రజలకు తిరుపతిదేవస్థానంతో గల సంబంధాలను ఆయన ప్రస్తావించారు.

స్వామివారికి ఏనుగులు, గుర్రాలు, గోవులు, రుష్టులు యివ్వడానికి మైసూరు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏనుగు చలపాధువుగా ప్రవర్తిస్తున్నదని ఎంతో భగవంతుని మహిమ అని అన్నారు.

దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఎస్. అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఉమాపతి (ఎగ్జిక్యూటివ్ అధికారి) అతిథులకు స్వాగతం చెప్పారు.

ధర్మకర్తల సంఘం సభ్యులు శ్రీ జి. సి. వెంకన్న, సి. బాలిరెడ్డిలు కూడా ప్రసంగించారు.

పెదనందిపాడు కళాశాల

వివిధ తరగతుల ప్రారంభం

పెదనందిపాడు, జులై 25: గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలో పెదనందిపాడులో 14వ తేదీన కళాశాల ప్రారంభించారు. అందు పి. యు. సి. తరగతులు జరుగుతున్నాయి. పి. యు. సి. లో చేరునారికి సమయము పొదుపన్నది. వెంటనే చేరవచ్చు. కళాశాలలో బి. ఎ., బి. కాం., డిగ్రీకోర్సులు చదువులు కూడా ప్రారంభించారు. విద్యార్థులుచేరుతున్నారు. హరిజన విద్యార్థులకు కొద్దిమందికి మాత్రము ఉచిత భోజనసౌకర్యం ఏర్పాటుచేశారు.

నెల్లిల్లిలో నవచండీ హోమయాగం

అమలాపురం, జులై 23: అమలాపురం తాలూకా పసలపుడి గ్రామంలో శ్రీ బంగారపురం పీఠాధిపతులు గత 10 వ తేదీనుంచి శ్రీ అద్దాల విశ్వనాథంగారి గృహమందు చారు వ్యాసదీక్షన్, జరుపుచున్నారు. గ్రామప్రజలకొరకై శ్రీ స్వామివారు ఆగస్టు 25 నుంచి నవచండీహోమ యాగం కూడా జరుపనిశ్చయించారు. యాగ నిర్వహణకు శ్రీ బులుసు సూర్యనారాయణమూర్తి (దేవస్థానంట్రస్టీ) అధ్యక్షత క్రింద, సర్వశ్రీ, అయినంపూడి సూర్యనారాయణరాజు, పిళ్ళవెంకటసూర్య సత్యనారాయణమూర్తి, తోటకూరి రామమూర్తి రాజు, పక్కలంక లక్ష్మీనారాయణ, నంబూరి సుబ్బరాజు, ముప్పవూడి సత్యనారాయణమూర్తి, అద్దాల విశ్వనాథం, అద్దాల వెంకట సుబ్రహ్మణ్యం, ఆకెళ్ల రామచంద్రరావు, ప్రభృతులలో కార్యనిర్వాహక సమితి కూడా ఏర్పడింది. (స్వ. వి.)

తూర్పుగోదావరిజిల్లాలో పరిశ్రమల అభివృద్ధి

జిల్లా అభివృద్ధి మండలి సమావేశం

రాజమండ్రి, జులై 26: సామర్లకోటలోని పారిశ్రామికవాడలో జిల్లా అభివృద్ధి మండలి కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన సమావేశమైంది. పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన అనేకసమస్యలు చర్చించారు. కిరాయి, భవనాల అద్దెకొనుగోలు విషయంలో నిర్ణయానికి తగు చర్యలు తీసుకొంటూ వున్నారు. ఈ సమస్యలను పరిశ్రమలశాఖ డైరెక్టరుతో ముచ్చటించి సవ్యమైన పరిష్కారంకోసం కృషి చేస్తామన్నారు.

రెండు మూడు సంవత్సరాల అద్దెలేకుండా సమకూర్చాలని, ముడి పదార్థాలపైన, తయారైన వస్తువులపైన రెండు మూడు సంవత్సరాలు అమ్మకంపన్నులేకుండావుండాలనియిలాంటి వాటిద్వారా సామర్లకోటవంటి గ్రామీణ ప్రాంతాలకు పారిశ్రామిక వేత్తలను ఆకర్షించాలని ఒక పరిశ్రమదారుడు శ్రీ మోహన్ చెప్పారు.

పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావుతోను, తదితర అధికారులతోను పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టరు చర్చించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. పి. కె. సత్యనారాయణరావు, శాసన సభ్యుడు శ్రీ వి. నారాయణమూర్తి, పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు, ఎస్టేటు ఇంజనీరు శ్రీ ఎం. వి. రత్నం, తదితరులు చర్చలలో పాల్గొన్నారు. (స్వ. వి.)

రాజమండ్రి పుష్కరాల సేటువారి యిబ్బందులు

రాజమండ్రి, జులై 25: "పుష్కరాల సేటులో 60 సంవత్సరాల నుండి కాపురాలున్న పాకవారికి ప్రత్యామ్నాయ స్థలాలు ప్రభుత్వం చూపాలని, రోడ్డు—రైలు వంతెన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మాత్రమే సేకరించాలని, అవసరంకాని స్థలంలోని ఇండ్లు వారిని తొలగించరాదని, తొలగించిన యిండ్లు వారికి కోటగుమ్మంతోట, రాజేంద్రనగర్‌లలో స్థలాలివ్వాలని, రైల్వే అధికారుల ద్వారా సమస్య పరిహారం యిప్పించాలని" కోరుతూ యిటీవల పుష్కరాలసేటులో జరిగిన పెద్ద బహిరంగ సభలో తీర్మానించారు. సభకు శ్రీ యం. నాగరాజు అధ్యక్షత వహించారు. మాజీ పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. బాబాజీదాస్, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి జి. కృష్ణకుమారి, టి. భోగేశ్వరరావులు ఉపన్యసించారు.

కోటియాగ్రామాల్లో ద్వంద్వ పాలన

ఉభయ రాష్ట్రాల ఎన్నికల్లో పాల్గొన్న స్థితి

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, జులై 27—శ్రీకాకుళం జిల్లా పాలూరు తాలూకాలోని కోటియా గ్రామాలకు సంబంధించినంతవరకు ప్రత్యేకమైన ప్రత్యేకతలు తెలియవస్తున్నాయి. అక్కడ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రెండూ ఇటీవల పోలీసు గస్తీ కేంద్రాలు ఏర్పాటు చేశాయి. ఒరిస్సా సరిహద్దులలో వివాదగ్రస్తమైన ఈ ప్రాంతంలో 21 గ్రామాలు ఉన్నాయి. పాలూరు తాలూకా కార్యాలయం రికార్డుల ననుసరించి, సమీప పోలీసు స్టేషను రికార్డుల ననుసరించి ఈ గ్రామాలన్నీ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవిగా తెలుస్తున్నాయి.

గత సార్వత్రిక ఎన్నికలలో ఈ గ్రామాల వైనం తెలుగు చూసింది. ఆంధ్ర, ఒరిస్సాలకు చెందిన సార్వత్రిక ఎన్నికలలోను, పంచాయితీ ఎన్నికలలోను ఈ గ్రామాలు పాల్గొన్నాయి.

ఈ 21 గ్రామాలలోను గంజాంజిల్లా, ఎగువ సంబి గ్రామాలు ఒరిస్సాలోని పొత్తంగి పంచాయితీ సమితిలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ రెండు గ్రామాలు పాచిపెంట గిరిజనసమితిలో కూడా చేరి ఉన్నాయి. రోడ్డు రవాణా సౌకర్యానికి ఈ గ్రామాలు చాల దూరంగా ఉన్నాయి. పొత్తంగి (ఒరిస్సా) నుంచి బస్సు ప్రయాణం చేసేమార్గం మాత్రమే కాటియాకు ఉంది. ఈ గ్రామాలలో ఒంజేవారు ఎక్కువగా గిరిజనులు. ఇది పర్వత ప్రాంతం. ఈ ప్రాంతవాసులు తెలుగు, మాతృభాష రెండు మాట్లాడుదురు. పర్వత వాలులనెంటి వారు ప్రయాణం చేసారు. పాలూరు, మక్కువ లోనం సంతలకువారు వెడుతారు.

ప్రయాణ సౌకర్యం లేనందున ఆంధ్ర అధికారులు తరచుగా ఈ ప్రాంతాలను సందర్శించడంలేదు. ఒరిస్సా అధికారులు కూడా సందర్శించడం లేదు. ఉభయ రాష్ట్రాల అధికారుల మధ్య ఈ విషయంలో ఘర్షణ పడుమాపే అవకాశం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వంవారు జోక్యం కలుగచేసుకుని, ఒక నిర్ణయం చేయడం మంచిది. అధికారులకు, ప్రజలకు సంతోషదాయకం తీరులుంది.

—:o:—

దేశాభివృద్ధిసాధనలో వాణిజ్యం పాత్ర

'సెల్యులైట్' ఆధ్వర్యాన విజయవాడలో సదస్సు

విజయవాడ, జులై 22 : ధరల స్థిరీకరణ చేసి, దేశఆర్థికపరిస్థితిమెరుగుపరిచి విదేశాలపై ఆధారపడే దుస్థితి తగ్గించాలని, యిందుకు వర్తక వాణిజ్యసంస్థల బాధ్యత ఎంతైనా కలదని భావిస్తూ, నిన్నటిరోజు యిక్కడ బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో విజయవాడ సేల్యులైట్ ఆధ్వర్యాన జరిగిన సదస్సులో పలువురు ప్రసంగించారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ జి. వి. రమణ అధ్యక్షత వహించిన యీ సదస్సులో శారాభాయ్ కెమికల్సుకు చెందిన శ్రీ వి. సుందరం వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధిలో వాణిజ్యం నిర్వహించే పాత్రను గురించి ప్రసంగించారు.

ధరల స్థిరీకరించి విదేశాలపై ఆధారపడటం తగ్గించటంలో వాణిజ్యం నిర్వహించే పాత్రను గురించి శ్రీ ఎం. ఎస్. శాస్త్రి, ఆర్థిక విషయాలలో ప్రజలను చైతన్యపరచ

సహకార సంస్థల సిబ్బందికి ఉమ్మడి సర్వీస్ కేడర్

కేంద్రం పరిశీలన: ముఖ్య మంత్రుల సభ

సిఫార్సులఆధారంగా గురుపా స్వామిహామీ

బెంగుళూరు, జులై 28:

రాష్ట్ర ప్రభుత్వాలతోకలసి సహకార సంస్థల సిబ్బందికి ఉమ్మడి సర్వీస్ కేడర్‌ను సృష్టించే విషయం తమశాఖ పరిశీలిస్తున్నదని కేంద్ర ప్రభుత్వ సహకారశాఖ సహాయమంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నేడు ఇక్కడ ప్రకటించారు.

ఉమ్మడి కేడర్‌ను ఏర్పాటు చేసినట్లయితే ఆనధికార సహకార సంస్థలకు, సహకార పరిపాలన తాలూకు థైనందిన పనిభారం తగ్గి, విధాన వ్యవహారాలపై ఇతోధికమైన శ్రద్ధచూపే వీలు కలుగుతుందనీ, అంతేకాక, సహకార సంఘాల నిర్వహణకు సరియైన సిబ్బందిని ఆకర్షించే వీలు కలుగుతుందనీ ఆయన వివరించారు.

ప్రస్తుతం సహకార సంస్థల సిబ్బందిలో చాలా మంది ప్రభుత్వ శాఖలనుంచి వచ్చిన వారనీ, ఉమ్మడి కేడర్ ఏర్పడినప్పుడు వారి స్థానే బోనఫైడ్‌మార్కెట్‌నుంచి జనాన్ని రిక్రూట్ చేసుకొనవచ్చునని కూడా శ్రీ గురుపాదస్వామి చెప్పారు.

సహకార సంస్థల సభ్యత్వంనుంచి పారిశ్రామిక వేత్తలను, పెద్ద వ్యాపారస్థులను మినహాయించే విషయాన్ని తమ శాఖ తీవ్రంగా పరిశీలిస్తున్నదని మంత్రి తెల్పారు.

సహకార సంస్థల నిర్వహణ సంఘాలలో పారిశ్రామికవేత్తలు,వ్యాపారస్థులుఉండటంవల్ల సహకారోద్యమానికి హాని కలిగిందని వ్యక్తిగతంగా తమకు నమ్మకం కలిగిందని ఆయన చెప్పారు.

ఇక్కడ ఒక వాడకందారుల సహకార సంఘం రజతోత్సవాలకు ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

సహకారోద్యమంపై ఇటీవల మద్రాసులో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం చేసిన సిఫార్సులలో సైవి రెండు ముఖ్యమైనవనీ, మిగతా వాటిని కూడా కేంద్రం ఆమోదించి అమలు చేస్తుందనీ శ్రీ గురుపాదస్వామి హామీ ఇచ్చారు.

ఇటీవల సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా కేంద్ర రంగంలో పెక్కు వాడకందారుల సహకార సంఘాలు ఏర్పడినందున ఉమ్మడి కేడర్ అత్యంతావశ్యకమవుతోందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం దేశంలో 360 కిపైగాటోకు సహకార సంఘాలు, 56 డిపార్ట్‌మెంటల్ స్టోర్సులు పనిచేస్తున్నవనీ, ఇవి సాలుసరి రు. 200 కోట్లకు పైగా వ్యాపారం చేస్తున్నాయనీ శ్రీ గురుపాదస్వామి వివరించారు.

100 కు పైగా హనోయి బోట్లు ధ్వంసం

అమెరికన విమానాలచే

సైగాన్, జులై 28: అమెరికా నౌకదళానికి చెందిన యుద్ధ విమానాలు ఉత్తర వియత్నాం కోస్తాకు దూరంగా మూడు విమాన వాహక నౌకల నుంచి బయలుదేరి వెళ్ళి 200కు పైగా కమ్యూనిస్టు సప్లయి బోట్లను ధ్వంసం చేసినట్లు సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ యుద్ధంలో ఒకే రోజున ఇన్ని బోట్లు ధ్వంసం కావడం ఇదే ప్రథమమని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు అన్నారు. నదులు, కాల్వలు, కోస్తాలలో గల కమ్యూనిస్టు సప్లయి బోటులపై అమెరికా విమానాలు దాడి చేసి కనీసం 118 బోట్లను ముంచి వేసినవనీ, మరి 100 బోట్లకు నష్టం కలిగించినవనీ ఆయన తెలిపారు.

కేప్‌ముయరానాకు దక్షిణంగా 75 మైళ్ళ దూరంలో 19వ అక్షాంశం వద్దగల బాంబింగ్ సర్వీహార్బరునుంచి విస్తృత ప్రాంతంపై నిన్న 200కు పైగా అమెరికా విమానాలు పెద్ద ఎత్తున దాడులు జరిపినవి.

కేరళలో ఆందోళన

కేరళ కాంగ్రెసు నిర్ణయం

కొట్టాయం, జులై 28: కేరళ ఐక్య సంఘటనప్రభుత్వంపై 37 అంశాలు గల చార్జిషీట్‌ను కేరళ కాంగ్రెసువారు ఆమోదించారు.

చార్జిషీటు ఆధారంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన జరుపనున్నామని పార్టీ అధ్యక్షులు శ్రీ కె.ఎం. జార్జి తెలియచేశారు.

బీదలకు సబ్సిడీ ధరకు బియ్యం తేసను లభ్యమయే విధంగా ప్రభుత్వం ఏర్పాటుచేసి ఉండవలసిందన్నారు. దక్షిణాది ఆహారమండలం పునరుద్ధరించాలన్నారు.

పంచాయతీ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను నిలపాలని కేరళ కాంగ్రెసు నిర్ణయించింది. కాంగ్రెసువారితో ఎట్టి స్థానికమైన సర్దుబాటులు చేసుకోరు.

—:o:—

ఉత్తరప్రదేశ్‌లో ఆందోళన ఉధృతం

సంయుక్తవిధాయకదళ్ నిర్ణయం

లక్నో, జులై 28: సంయుక్త విధాయక దళ్‌వారు పది నెలల పరిపాలనా కాలంలో చేసిన నిర్ణయాలను అమలు పరచనందుకు ఆందోళన ప్రారంభించాలని లోగడ సంయుక్త విధాయక్‌దళ్‌లోని పార్టీల వారు నిర్ణయించారు.

రాష్ట్రపతిపాలన పేరుతో గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు. సంయుక్తవిధాయక్ దళ్‌మంత్రివర్గం నిర్ణయాలను బుట్టదాఖలు చేస్తున్నారని లేదా కాంగ్రెసుకు అనుగుణంగా మారుస్తున్నారని అన్నారు. ఎన్నికైన ప్రభుత్వం మాత్రమే వెనుకటి మంత్రివర్గం నిర్ణయాలను త్రోసివుచ్చడానికి గాని లేదా మార్పుచేయడానికి గాని అధికారం కలిగి ఉంటుందన్నారు.

రష్యా ఆయుధ సహాయం

నాగిరెడ్డి విమర్శ

హైదరాబాద్, జులై 28: పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం చేయడంలో రష్యా బూర్జువా అధికార రాజకీయాలను అనుసరిస్తున్నదన్న భావాన్ని శ్రీ టి. నాగిరెడ్డి వ్యక్తపరచారు.

తూర్పు దేశాలలో బ్రిటిష్‌వారి వంటి పలుకుబడి కోసం రష్యా యత్నిస్తున్నట్లుగా యీ ఆయుధ సహాయం గోచరిస్తున్నదని ఆయన అన్నారు. అమెరికాతోకలసి చైనాను నిరోధిస్తున్నదని కూడా ఆయన అన్నారు. తన (రష్యా) శిబిరంలోనే వినాశనానికి అది దారి తీస్తున్నదని ఆయన అన్నారు.

(యు. ఎన్. ఐ.)

—:o:—

గాంధీజీ శతజయంతిలో హరిజన కార్యక్రమం సమన్వయ

కలకత్తా, జూలై 28: దేశంలో హరిజనుల సంక్షేమానికి సంబంధించిన పథకాలు రూపొందించడంపట్ల గాంధిజీ శతజయంత్యుత్సవ సంఘం ఎక్కువ శ్రద్ధ చూపలేదని భారత్ దళితసేవక్ సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఎన్. రాజభోజ పేర్కొన్నారు.

పాక్ సైనిక సలహాదారుల బృందం జాంబియా పర్యటన

రావల్పిండి. జులై 28:

పాకిస్తాన్ తన సైనిక సలహాదారులను జాంబియాకు పంపనున్నట్టు పాకిస్తాన్ టైమ్స్ నిన్న తెలియజేసింది.

త్వరలో సైనిక బృందం జాంబియా రాగలదని ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ టైమ్స్ విలేఖరి పంపిన వార్తను ఈ పత్రిక ప్రచురించింది.

జాంబియా సాయుధ దళాల పునర్నిర్మాణానికి పాకిస్తానీ బృందం తోడ్పడగలదని ఐక్యరాజ్యసమితిలో జాంబియా ప్రతినిధి బర్నన్ జాన్సన్ మవాంగా పేర్కొన్నట్టు ఈ వార్త తెలియ జేసింది.

తమ పొరుగున వున్న రొడీషియా, పోర్చుగీసు ప్రాంతాలైన అంగోలా,మొజాంబిక్‌ల నుంచి ఏర్పడే ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకుగాను, దీనిని తలపెట్టినట్టు శ్రీ మవాంగా తెలిపారు.

పాకిస్తానీ అధికారులు ఈ వార్తపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

లెఫ్టినెంట్ జెనరల్ వాయిద్ మృతి

న్యూఢిల్లీ, జులై 28—లెఫ్టినెంట్ జెనరల్ జె. ఆర్. వాయిద్ సాయుధ బలాల వైద్య శాఖాధికారి, గతరాత్రి ఇక్కడ స్వర్గస్థులైనారు. ఈయన వయసు 60 సంవత్సరాలు.

బొలీవియాలో సంక్షోభం

ధళుని జాడ తెలియనిస్థితి

లాపాజ్, బొలీవియా, జులై 28—బొలీవియాలో తీవ్రమైన రాజకీయ,సంక్షోభం తలెత్తిన దరిమిలా అధ్యక్షుడురెనీ—బారెంటోస్ ప్రభుత్వం భవిష్యత్తు ఒకవైపు ఇంకా సందిగ్ధంలోనే వుండగా శ్రీ బారెంటోస్ ఆచూకీ తెలియకుండా పోయింది.

కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసేందుకు అధ్యక్షుడుతీవ్రంగా కృషిచేస్తున్నట్లు విశ్వసించబడుతున్నప్పటికీ ఆయన ఎక్కడ వున్నారో తెలియరాలేదు.

ఇక్కడకు 625 మైళ్ల దూరంలో వున్న శాంటాక్రజుకు ఆయిన వెళ్లారని కొందరు రాజకీయ వేత్తలు వూహిస్తున్నారు. కాని ఇది ధ్రువీకరణ కాలేదు.

మిశ్రమ ప్రభుత్వంలోని అతి ముఖ్యులైన ఇద్దరు మంత్రులను ఉపాధ్యక్షుడు, సోషలిస్టు క్రిస్టియన్ పార్టీ నాయకుడు అయిన లూయిస్ ఆడాల్ఫో సైల్స్ సాలినాస్ ఉపసంహరించుకోవడంతో 14 మంది సభ్యులుగల బొలీవియా మంత్రివర్గం గత గురువారం నాడు రాజీనామా చేసింది.

క్యూబా గెరిల్లా నాయకుడు ఎర్నెస్టో "చే" గెవెరా యుద్ధ డైరీని తాను హవానాకు పంపినట్లు అంగీకరించిన అంతరంగిక శాఖా మంత్రి శ్రీఆంటోనియో ఆర్క్యుడాస్ పలాయనం చిత్తగించడంతో సాలినాస్ పై చర్య తీసుకొన్నారు. ఆర్క్యుడాస్ చిలీలో ఆశ్రయం పొందిన తర్వాత గతరాత్రి లండన్ సమీపంలోని విమానాశ్రయంలో దిగారు. ఆర్క్యుడాస్ పలాయనంతో దేశంలో దవర్జ్ఞ న్యపూరితమైన ప్రదర్శనలు జరిగాయి.

అధ్యక్షుడు రెనిబారెంటోస్ కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం గత రాత్రి ప్రకటించిందని ఎ. పి. వార్తా సంస్థ విలేఖరి తెలుపుతున్నారు.

అద్దంకిబ్రాంచికాల్వ

యావద్భారత దేశానికి గర్వకారణమైన నాగార్జునసాగర్ జలాలను కుడివైపు పొలాలకు అందించే "జపహార్" కాలువకు బ్రాంచి అయిన "అద్దంకి కాలువ"కు నేడే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార శాఖామంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఈ కాలువ పొడవు 37 మైళ్ల 3 ఫర్లాంగులు దీనికి 630 మైళ్ల పొడవుండే పిల్లకాలువలు, 2400 మైళ్ల పొడవుగల పంట కాలువలు ఉన్నవి. దీని క్రింద ఆయకట్టు భూములలో 81,374 ఎకరాల పల్లం, 1,62,749 ఎకరాల మెరక ఉన్నవి. మొత్తం మీద 5200 రాతి కట్టడాలను, 2,50,000 యూనిట్ల మట్టిపని చేసి పూర్తి చేసిన ఈ కాలువనిర్మాణంలో 16,000టన్నులసిమెంటు, 700 టన్నుల ఉక్కు వినియోగించబడింది.

అనుకోకుండా గత మే నెలలో లభించిన అదనపు నిధులను సకాలంలో వినియోగించటానికి, ఈ కాలువ క్రింద 30,000 ఎకరాలకు అదనంగా నీరు అందించగల 100 మైళ్ల నిడివిగల పంట కాలువల నిర్మాణం మూడు మాసాలలో పూర్తి చేశారు. ఇంత స్వల్ప వ్యవధిలో 45000 యూనిట్ల మట్టి పనితో కూడిన ఈ బృహత్ కార్యాన్ని సాధించేందుకై సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ రాఘవరాజ నాయకత్వంలో అధికారులు, కార్మికులు, నిర్విరామంగా కృషిచేసి సకాలంలో పనిపూర్తి చేయగలిగారు.

కాలువల నిర్మాణం ఒకప్రక్క సాగుతుండగా, ఆయకట్టు భూములను సాగులోనికి తీసుకొని రావటానికి ప్రత్యేక కృషి మరొక ప్రక్క సాగించబడింది.తహసీల్దారు,పీ.డబ్ల్యు.డి. సూపర్‌వైజరు, వ్యవసాయ శాఖోద్యోగి, సహకార సంస్థల సబ్ రిజిస్ట్రారులతో కూడిన అధికార బృందం వూరూరా పర్యటించి ఆయకట్టు భూములను పరిశీలించి రైతాంగాన్ని కలుసుకొని ఆయకట్టు అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ ప్రత్యేక కృషి ఫలితంగా, రైతాంగం ప్రదర్శించిన ఉత్సాహం, కార్యదీక్షమూలంగా ఆయకట్టు అభివృద్ధికివిశేష కృషి జరిగింది. ఫలితంగా నరసరావుపేట తాలూకాలో 48,788 ఎకరాలు,వినుకొండ తాలూకాలో 18,801 ఎకరాలు గత రెండేళ్లలో సాగులోనికి రాగా,ఈ జూలై నుండి నరసరావుపేట తాలూకాలో 29,763 ఎకరాలు, వినుకొండ, ఒంగోలు తాలూకాలలో 9182 ఎకరాలు, నెల్లూరు జిల్లా దర్శి తాలూకాలో 2483 ఎకరాలు అదనంగా సాగు చేయటానికి ఉద్దేశించబడింది.వచ్చేఏడాదికల్లా1,35,000 ఎకరాలు అదనంగా సాగులోనికి రాగలవని ఆశించబడుతున్నది.

వోటింగ్ హక్కు

(1వ పేజీ తరువాయి)

వ్యక్తిగతంగా తాను సుముఖుడనని ఆయన చెప్పారు. అయితే ఈ మార్పు ప్రవేశపెట్టే విషయంలో తాను తొందరపాటు చూపబోనన్నారు.

వోటింగ్ వయస్సు తగ్గించేందుకు పశ్చిమ రాజ్యాలలో దారితీసిన పరిస్థితులు భారత్‌లో ఇంకా పూర్తిగా నెలకొనలేదని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులు పల్లెప్రాంతాలలో ఉండక పోవచ్చునన్నారు.

యువతరానికి వోటింగ్ హక్కులు ఇవ్వడం వల్ల ప్రధాన సమస్యలపై అభిప్రాయ వ్యక్తీకరణకు వారికి అవకాశం కలుగుతుందని తాను అంగీకరిస్తానని, కాని భారత్‌లో నెలకొన్న పరిస్థితులలో రాజకీయ ప్రచారం మమ్మరంగా సాగితే యువకులు ప్రశాంతంగా తమ అధ్యయనం కొనసాగించేందుకు అవరోధం కలుగదా ? అన్నది సమస్య అని ఆయన అన్నారు.

శ్రీ దయాభాయ్‌పటేల్ మాట్లాడుతూ ఇప్పట్లో ఈ మార్పును గురించి ఆలోచించడం మంచిదికాదన్నారు. 18 సంవత్సరాల వయస్సు కంటారికే వోటింగ్ హక్కు ఇచ్చేందుకు తగిన స్థాయికి గత 20 ఏండ్లలో భారత్‌లో అక్షరాస్యత పెరిగిందా ? అని తనకు సందేహం ఉన్నదని, అక్షరాస్యత స్థాయి పెరగనిదే, వోటింగ్ వయఃపరిమితి తగ్గించడంవల్ల మంచికంటే చెడే ఎక్కువ జరుగగలదన్నారు.

శ్రీ బలరాజమదోక్ మాట్లాడుతూ భారత్‌లోని బాలలు తమ తలిదండ్రులకంటే, చిన్న వయస్సులోనే పరిపక్వ స్థితికి చేరుకున్నారని, దీనికి కారణం విద్యా సౌకర్యాల పెంపుదల అని, అందువల్ల వోటింగ్ హక్కును 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారికి ఇవ్వవచ్చునని అన్నారు. దీనివల్ల యువకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, విద్యార్థులలో అశాంతిని నిరోధించడానికి కొంతవరకు తోడ్పడుతుందన్న నమ్మకం తనకు కలదని ఆయన చెప్పారు.

పాతపడి పోయిన సంప్రదాయాలనుంచి విముక్తం కాగలవారు యువకులేనని, అందువల్ల 18 సంవత్సరాలవారికి వోటింగ్ ఇవ్వడం తనకు ఇష్టమేనని శ్రీ ఎస్.ఎం. జోషి అన్నారు. ఆ వయస్సులోనే ఉదాత్త ఆశయాలపట్ల ఉత్తేజితులౌతారని, యువకులు ఎన్నికలలో పాల్గొనేందుకు అనుమతిస్తే వారి ఉత్సాహ శక్తులకు సూతన ప్రాతిపదిక ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

శ్రీ ఎస్.ఎన్. ద్వివేది మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు కలవారికి వోటు హక్కు ఇవ్వడానికి తాను సుముఖుడనేనని, అయితే 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు శాసనసభకు ఎన్నిక కావడానికి వోటరు అర్హుడు కాడు గనుక దానివల్ల పెద్ద తేడా ఉండదని అన్నారు.

18 సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి చాలా మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేట్ కోర్సు పూర్తి చేస్తారని, విశ్వవిద్యాలయాలకు వెళ్లని వారు తమ పర్యుంసు ఎన్నుకుంటారని, అందువల్ల వారిని స్వాతంత్ర నిర్ణయాలు తీసుకునేందుకు అర్హులుగా భావించాలని ఆయన అన్నారు.

75 సంవత్సరాలు వయస్సు వచ్చిన వారందరికీ వోటు హక్కు రద్దు చేయాలని పి. ఎస్.

మిగతా 3 వ పేజీలో

వనరుల ఆధారంగా ప్రణాళికా రచన

ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ ఆర్. సి. కూపర్ సూచన

హైదరాబాద్, జులై 28—పట్టు విడుపులు లేని పద్ధతి ప్రణాళికవిధానానికి స్వస్తి చెప్పి వనరులు ఆధారంగా వుండే ప్రణాళికా విధానం రూపొందించు కోవాలని బొంబాయికి చెందిన ప్రముఖ ఆర్థికవేత్త, భారత ఛార్టర్డు అకౌంటెంట్లు సంస్థ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్. సి. కూపర్, మొన్న ఇక్కడ తెలియచేశారు.

భారతీయ ప్రణాళికా విధానం ప్రస్తుతం ఎటూతోచని బాటం కూడలిలో వున్నదనీ, నిరుద్యోగం ఎక్కువ అయి, ధరలు విపరీతంగా అదుపు లేకుండా పెరిగిపోతున్నదనీ డాక్టర్ కూపర్ అన్నారు.

పట్టువిడుపులేని ప్రణాళికా పద్ధతి, అవసరాల ప్రాతిపదికపై నిర్ణయించబడిన ప్రణాళికా విధానం, ప్రస్తుత దేశ సమస్యలకు కారణం అని ఆయన పేర్కొని, ప్రభుత్వ రంగంలో ప్రతిఫలం సరిగ్గారాని భారీ మొత్తంలో పెట్టుబడులు, సామర్థ్యం శిక్షణలేని సిబ్బంది, పెద్ద మొత్తంలో పన్నుల విధింపు, గత 17 ఏండ్ల ప్రణాళిక కాలంలో కొనసాగటంవలన కూడా దేశంలో ఇబ్బందులు సంభవించినవని డాక్టర్ కూపర్ అన్నారు.

పోరమ్ ఆఫ్ ఫ్రీ ఎంటర్ ప్రైజ్,హైదరాబాద్ సెంటరుకు, డాక్టర్ కూపర్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడారు.

అదనపు వనరుల సమీకరణ ఆవశ్యకతను ప్రస్తావించి, ప్రభుత్వ రంగం పరిశ్రమలల్లో రు 3 వేల కోట్లకు మించిన పెట్టుబడి నుంచి 10 శాతం ప్రతిఫలం లక్ష్యంగా ప్రణాళికా సంఘం నిర్ణయించగలిగిన పక్షంలో లోటుదారీ ద్రవ్య విధానం ద్వారాగాని, పన్నుల విధింపుద్వారాగానీ అదనపు వనరుల సమీకరణకు అవసరం వుండదన్నారు.

పర్యవసాన ఆర్థిక వ్యవస్థను, స్వయం పోషకం, స్వయంగా అభివృద్ధి చెందగల ఆర్థిక వ్యవస్థగా మార్చే సమస్యలో, అభివృద్ధి గరిష్టవేటు సాధించుటకు కనీసం అవసరమయిన కృషి చేయటం ఆవశ్యకం. ఆర్థిక వ్యవస్థను ఆ విధంగా మార్పు చేయుటకు ఎక్కువకాలం పట్టకూడదు, అని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంబంధాలు దేశంలో సరిగా లేక పోవటం గురించి విచారం ప్రకటించి, కార్మికులు, మేనేజర్లు, పరిపాలనా నిర్వాహకులు అందరూ, సమాన బాధేయ లక్ష్యాలను ఆమోదించే, సమైక్యపారిశ్రామిక వాతావరణం నెలకొనటం, నాల్గవ పంచవర్ష ప్రణాళిక విజయానికి చాల ముఖ్యం అని చెప్పారు.

ప్రభుత్వ ప్రయివేటు రెండు రంగాల ప్రాజెక్టులవిజయవంతం కావటానికి సాంకేతిక విజ్ఞానం,పరిశోధన, ఉత్పత్తి స్థాయిలో అభివృద్ధి పెంపొందించడం ఆవశ్యకం అని కూడా ఆయన పేర్కొన్నారు. ఆచరణశీలమైన బడ్జెట్టు విధానం కూడా అవసరం అన్నారు.

వ్యవసాయ రంగంలో, నీటి పారుదల వనరులు, నీటి పారుదల వినియోగానికిమధ్య వున్న అంతరాన్ని తగ్గించాలన్నారు.

విశాఖ జిల్లాలో దుర్భిక్ష నివారణకు మరో 20లక్షలు

—ప్రభుత్వంచే మంజూరు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జులై 28— విశాఖపట్టణం జిల్లాలో దుర్భిక్ష నివారణ కార్యకలాపాలకు ప్రభుత్వం అదనంగా రు. 20 లక్షలు మంజూరు చేసింది.

దుర్భిక్ష నివారణకై వివిధ భాగాలలో ప్రభుత్వం ఇదివరకే రు. 89 లక్షలు మంజూరు చేసింది. జిల్లా అధికారులు దుర్భిక్ష నివారణ కార్యకలాపాలకై అప్పుడే రు. 69 లక్షలు ఖర్చు చేశారు. ఈ కార్యకలాపాలకు మరో రు. 60 లక్షలు కేటాయించవలసిందని రెవెన్యూ శాఖ కోరిన మీదట, ప్రభుత్వం ఇప్పుడే రు. 20 లక్షలు మంజూరు చేసింది.

మన్య ప్రాంతాలలో నీటి పారుదల పనులు చేపట్టేందుకు, శిథిలావస్థలో ఉన్నపాటశాలల భవనాలు, తదితర భవనాలు మరమ్మతు చేయించేందుకు జిల్లా అధికారులు ఒక పథకాన్ని సిద్ధం చేశారు. అరకు గిరిజన బాలికల హాస్టల్‌కు, కృష్ణదేవిపేట గిరిజన హాస్టల్‌కు కూడా ప్రభుత్వం ఇప్పుడు డబ్బు విడుదల చేసింది.

ప్రస్తుతం చేపట్టిన పనులు నిర్వహించేందుకు అదనంగా కోరిన మొత్తాన్ని యావత్తు ప్రభుత్వం మంజూరు చేయడం అత్యంతావశ్యకమని భావిస్తున్నారు.

సీతానగరం వద్ద గుర్తుతెలియని యువకుని శవం

విజయవాడ, జులై 28: ఈ రోజు ఉదయం 9గంటలకువూరు పేరుతెలియని 25 సంవత్సరాల వయస్సుగల ఒక పురుషశవము కృష్ణానది కరకట్టపై సీతానగరము వద్ద,0/5 మైలురాయివద్ద, స్థోపులో, కనుగొనబడింది. శవం ఎత్తు 5.3 అంగుళాలు, చామనచాయ, తెల్లని షరాయి మోకాలివరకు మడతపెట్టి వున్నది. తెల్లబేసు అల్లిక బనీను చిరిగినది. తెల్లచొక్కా చిరిగివున్నది. మెలకు తెల్లని నూలు మొలతాడు ఉన్నది. కుడి చంక వద్ద ఒక పుట్టుమచ్చ ఉన్నది. తలవెంట్రుకలు నలుపు, సుమారు 2 అంగుళముల బారువున్నవి. శవముపైన గాయాలు కనిపిస్తున్నాయి. బలవంతంగా చంపబడినట్లు కనబడుతున్నది. (1) తలమీద ఒక గాయం, తలవెనుక మరొక గాయం. (2) భుజము, కంటిమీద గాయములు కంపు. ఈ గాయాలను జంతువులు పీకివేసినవి.

బాలల పెంపకం

(1 వ పేజీ తరువాయి)

తమ దృష్టిలో భారీ ప్రాజెక్టుల పైనపెట్టే ఖర్చుతో సన్నటంగా పిల్లల అభివృద్ధి నిమిత్తం పెడితే సామాజికంగా అనేకమైన సత్ఫలితాలు రాగలవన్న విశ్వాసం తమకున్నదన్నారు. ఇది సిద్ధాంతవాదం కాదని, వాస్తవమని తాము తెలుపుతున్నామని చెప్పారు.

ఈ సభకు పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తూ, దేశ సమైక్యతకోసం వివిధ వర్గాల ప్రజలలో సదవగాహన, సుప్రీతభావం, సామరస్య సాధన కోసం బహుముఖమైన కృషి జరుగవలసి ఉన్నదని అన్నారు.

డాక్టర్ శ్రీ దేవిమాట్లాడుతూ, జాతీయ సమైక్యతా సాధన కృషి పిల్లల స్థాయి నుంచి ప్రారంభం కావలసి ఉన్నదని అన్నారు.

ఈ మండలి కార్యదర్శిని. శ్రీమతి మాలిని గోవిందనాయక్ మండలి ఆశయాలను వివరిస్తూ, మండలిలో ప్రవేశానికి పలువురు ముందుకు వచ్చారన్నారు.

ప్రారంభంలో నాలుగునుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సులో ఉన్న సెంట్ జార్జిపాటశాల బాలలు పాశ్చాత్య పద్ధతి బ్యాండు వాయిస్తూ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఏడు సంవత్సరాల కుమారి హేమ భరతనాట్యం, కుమారి కళావాణి ఫ్యాన్సీ ప్రదర్శన కనులవిందుగా ప్రదర్శించారు.

ఉన్నతమైన వస్త్రములు తక్కువ ఖరీదు!

మల్లు • సైను (ఖాదీ) • లాంగ్‌క్లాత్

మరియు పంచలు • తువాళ్లు • ముతకబట్టలు

నాణ్యమైన వస్త్రములు తయారుచేయువారు:

ది సోమసుందరం మిల్స్ ప్రయివేట్ లిమిటెడ్

కోయంబత్తూరు

మార్కెట్టు చేయువారు:

వెంకో కార్పొరేషను

పోస్టుబ్యాగ్:793 కోయంబత్తూరు-2



FDSVC986TE

ఫోన్ : 35690 తంతి : "KINGBEEDI"



ముఖ్య ప్రకటన

విశాఖపట్నం మరియు శ్రీకాకుళంజిల్లాలలోని ఎనిమిది తాలూకాలైన 1. ఇచ్ఛాపురం 2. తెక్కలి 3. పాలకొండ 4. నరసన్నపేట 5. పాతపట్నం 6. శ్రీకాకుళం 7. సోంపేట 8. టిపురుపల్లి; గంజాం జిల్లా (ఒరిస్సా) లోని పర్లాకిమిడి మరియు గుసుపూరు ప్రాంతములయందు

కరీం బీడీలకు

పై ప్రాంతములకు చెందిన బోకు వర్తకులు మరియు చిల్లర వర్తకులు తమకు కావలసిన సరుకులకు

మెస్సర్స్ శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ,

అముదాలవలస (శ్రీకాకుళం జిల్లా – ఆంధ్రప్రదేశ్)

వారి సంప్రదింప గోరదమైనది.

తయారుచేయువారు: ఏ. సత్తార్ ఖాన్, ప్రొప్రయిటర్,

కరీం బీడి ఫ్యాక్టరీ & ప్రెస్, 55-సి, జేసిన్ బిల్డింగ్ రోడ్, మద్రాసు 21.

PARAMOUNT

12 గంటలు సూర్యకాంతి

12 గంటల Osram కాంతి

ఆస్రామ్ చిరకాలం మనగలదు

GEC మీకు హామీ

ఆస్రామ్ ల్యాంప్‌లు. బ్యూబ్‌లు మిరుమిట్లుగొలిపే కాంతిని ప్రసారం చేయడమే గాక, మీ లైటింగ్ సమస్యలను తొలగించగలవు. కంటికి శ్రమ లేకుండా చేసి, హాయిగా మీరు నివసించడానికి, పనిచేయడానికి అనువైన వాతావరణాన్ని కలుగచేయగలవు.

ఆస్రామ్ కొనండి ఆశ్చర్యకరమైన ల్యాంపు

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

కలకత్తా . గౌహతి . భువనేశ్వర్ . పాట్నా . కాన్పూర్ న్యూఢిల్లీ . బండీపేడ్ . బైఖుల్ . బొంబాయి . అహమ్మదాబాద్ . నాగపూర్ . మద్రాసు . కోయంబత్తూరు . బెంగుళూరు . సికింద్రాబాద్ . విశాఖపట్నం

KALPANA GEC-391-TEL

TRADE MARK GEC AND Osram PERMITTED UNDER THE GENERAL ELECTRIC COMPANY OF INDIA PRIVATE LIMITED

మైసూరు ప్రభుత్వం తరపున ఏడుకొండల వానికి "విజయలక్ష్మి" అనే ఏనుగును సోమవారం బహూకరించారు.

భారత్-సోవియట్ మైత్రి పటిష్ఠత

ఉభయ పక్షాలు మరింత త్రివంగా కృషి చేయవలసివున్నదని రష్యన్ పత్రిక సూచన

మాస్కో, జులై 28:

సోవియట్ - భారత్ సన్నిహిత సహకారాన్ని పశ్చిమ రాజ్యాలలోనేకాక, భారత్‌లో సోవియట్ వ్యతిరేక ప్రచారం కొనసాగిస్తున్న అభివృద్ధి నిరోధకశక్తులు కూడా వ్యతిరేకిస్తున్నవని అందువల్ల రష్యా-భారత మైత్రిని పటిష్ఠం చేయడానికి ఉభయపక్షాలు మరింత తీవ్రంగా కృషి చేయవలసివున్నదని సోవియట్ రాజకీయ వారపత్రిక 'న్యూటైమ్స్' తన సంపాదకీయంలో పేర్కొన్నది.

ఆ పత్రిక యింకా యిలా పేర్కొన్నది: "సోవియట్—భారత్ మైత్రి యాంత్రికంగా అభివృద్ధి చెందజాలదు. ఉభయ పక్షాలు తీవ్రంగా కృషి చేయటం ద్వారా దీనిని పటిష్ఠం చేయాలి."

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఇటీవల సోవియట్ యూనియన్‌లో పర్యటించిన సందర్భంగా ఈ సంపాదకీయ వ్యాఖ్యానం చేయబడినట్లు చెప్పబడు తున్నప్పటికీ, పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేయాలన్న సోవియట్ నిర్ణయానికి భారత్‌లో వ్యక్తమైన దోరణిని గురించి పరోక్షంగా ప్రస్తావించడమని పరిశీలకులు భావిస్తున్నారు. ఇంతకు మినహా యీ అంశంపై ప్రత్యక్షంగా కాని పరోక్షంగాకాని సోవియట్ పత్రికలలో ఎలాంటి ప్రస్తావనరాలేదు.

సోవియట్ నిర్ణయాన్ని గురించి రష్యన్ పత్రికలు ఏమీ ప్రకటించలేదు కూడా.

అయితే పాకిస్తాన్‌ను సైనిక కూటాల నుంచి, చైనావంటి మిత్రదేశాలనుంచి దూరం చేసేందుకు మార్గంగా దానికి ఆయుధాలు సప్లయి చేయాలన్నే సోవియట్ నిర్ణయానికి భారత్‌లో ఇంత తీవ్రంగా వ్యతిరేకతను వ్యక్తం చేయడం సోవియట్ వర్గాలకు ఆశ్చర్యం కలిగించినట్లు కనపడు తున్నది. కాని సోవియట్ నిర్ణయం పట్ల భారత్ ఇంతగా ఆందోళన వ్యక్తం చేస్తుందని తాము అనుకోకపోతే సోవియట్ వర్గాలు తమను తాము వంచన చేసుకున్నట్లే కాగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆయుధాలు సప్లయి చేయడం ద్వారా సంబంధాల అభివృద్ధికి ఇతర దేశాలు చేసిన ప్రయత్నాలు కలహాలను కల్పించినవి కనుక, రష్యావంటి సోషలిస్టు దేశం అదే విధానాన్ని అవలంభించినచో, దీర్ఘకాలంలో శాంతిని పటిష్ఠం చేయడం ద్వారా తగిన ఫలితాలు కలుగగలవని సోవియట్ వర్గాలు విశ్వసిస్తున్నట్లు కనపడు తున్నదని పరిశీలకులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేయడం ద్వారా శాంతి పటిష్ఠం కాగలదన్న సోవియట్ అంచనాలు ఎంతవరకు సత్యమున్నది కాలమే ఋజువు చేయవలసి వున్నది.

ఇది ఇలా వుండగా సోవియట్—భారత్ మైత్రిని మరింతగా అభివృద్ధి చేసుకొనవలసిన ఆవశ్యకతను గురించి పునరుద్ఘాటించడానికి ఇక్కడ సోవియట్ వర్గాలవారు అన్ని అవకాశాలు వినియోగించు కొంటున్నారు.

సోవియట్ పత్రిక "న్యూటైమ్స్" ఈ విషయాన్ని ఈ క్రింది మాటలలో పేర్కొన్నది. "భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ సోవియట్ యూనియన్‌లో పర్యటించిన సందర్భంలోను, ఆయన సోవియట్ నాయకులతో జరిపిన చర్చలలోను వ్యక్తమైన పరస్పర అవగాహన భావం భవిష్యత్తులో భారత్‌తో మా సంబంధాలు స్వరూపాన్ని గురించి నిస్సందేహంగా సూచిస్తున్నది.

Next change at
NAVRANG
NICK ADAMS IN
FRANKENSTEIN
CONQUERS THE WORLD
(Color & Scope)
"కలియుగ రాక్షసుడు"
(A Rajashri Pictures Release)



ఇదే అవకాశము మీ కుమారుని ఉన్నత విద్యాప్రణాళికకు

నేడే IOB లో రిక్కరింగ్ డెపాజిట్ అక్కౌంటును ప్రారంభించండి

కారణమేదైనేం డబ్బు ఆదాచేసుకోడానికి IOB మీ స్వంత బ్యాంకు అనుకోండి. స్నేహపూర్వకమైన సేవా సౌకర్యం కలిగిస్తారని మీ వంటి వందలాది IOB కాతాదారుల విశ్వాసం కారణంగా IOB భారత దేశంలోను విదేశాలలోనుకూడా మంచి నైపుణ్యమైన హిత కారిణి బ్యాంకు అనిపించుకొంది. మీ సేవాభిలాషులము.

IOB మీ పరిచయానికి ఎంత చిన్నదైనా మీ సేవకు పెద్దదే

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: 151, మౌంట్‌రోడ్, మద్రాసు 2

R.N. వెట్టూరి, చెయిర్మన్ A.M. తిరిపేర్, జనరల్ మేనేజర్

మీ సమీపమందలిది ఒ. బి. బ్రాంచీలు:

విజయవాడ: మునిసిపల్ ఆఫీస్ రోడ్; గవర్నర్‌పేట: 27-6-32 ప్రకాశం రోడ్; ఏలూరు: టి. ఎస్. నెం. 7/215 మెయిన్ బజార్; గుంటూరు: ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్, మెయిన్ బ్రాంచ్ రోడ్; బ్రాడీపేట: 5-37-116, 4వ లైను; హైదరాబాద్: 5-1-743 బ్యాంక్ వీధి, సుల్తాన్ బజార్; కాకినాడ: 14-28-1-7 బి సుబ్బారావు రోడ్; మచిలీపట్నం: 22/391 జగన్నాథపురం; నెల్లూరు: 14/286, బ్రాంచ్ రోడ్, రాజమండ్రి: 15/218, మెయిన్ రోడ్; విశాఖపట్నం: పి. బి. నెం. 10, మెయిన్ రోడ్.

జాతీయ సమైక్యతా బోధనకై గ్రంథాలు

చౌకధరలకు భారతీయ భాషలలో ప్రచురణకు కేంద్ర విద్యాశాఖ నిర్ణయం

లక్నో, జులై 27:

దేశంలోని బాల బాలికలలో జాతీయ సమైక్యతను ఉద్బోధించే సాహిత్యాన్ని ప్రత్యేకంగా భారతీయ భాషలలో అచ్చు వేయించటానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఒక పథకాన్ని తయారుచేసిందని విద్యా సహాయమంత్రి శ్రీ షేర్ సింగ్ ప్రకటించారు.

ఈ పుస్తకాల పథకాన్ని జాతీయ పుస్తక సంస్థ ద్వారా అమలు చేయించుతారు అని శ్రీ షేర్‌సింగ్, యీ సంస్థ ప్రచురణలు కొన్నింటిని విడుదల చేస్తూ వివరించారు.

ప్రపంచంలోని యితర భాషలలో మన్న అవురూపమైన కొన్ని గ్రంథాలను భారతీయ భాషలలోనికి అనువదింప జేసి అచ్చు వేయించాలి కూడా వీరు యోచిస్తున్నట్లు ప్రకటించారు. అనువాదం విషయంలో తగు శిక్షణను యిచ్చే నిమిత్తం కొన్ని శిక్షణ కేంద్రాలను పెడతామని కూడా ఆయన వెల్లడి చేశారు. ఢిల్లీ, బొంబాయిల్లో వీటిని ప్రారంభించటం కూడా జరిగింది.

—:o:—

పోస్టు చేసిన కవర్లు దొంగతనం

ఢిల్లీలో పోలీసుల దాడి భారీ మొత్తంలో సరుకుదొరికినట్టు వెం

న్యూఢిల్లీ, జులై 27: రాజధానిలో మూడు సంవత్సరాలకుపైగా పోస్టు చేయబడి, బట్వాడా కాకుండా భారీ మొత్తంలో ఉన్న ఉత్తరాలు, ఇన్సూర్, రిజిస్టర్ కవర్లను పోలీసులు నేడు పట్టుకున్నారు.

స్టాంపులు లేకుండానూ, కవర్లలోని వస్తువులు లేకుండానూ ఉన్న ఈ కవర్లతో నిండిపోయిన ఒక గదిని పోలీసులు సీళ్లు వేశారు.

దేశ భంధుగుప్త మార్కెట్ ప్రాంతంలో ఒక సంస్థను సోదా చేసిన సందర్భంలో పోలీసులు ఇవి కనుగొన్నారు.

ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. వీరిలో ఇదివరకే ఇద్దరిపై మోసం నేరాలు ఉన్నాయి.

అనేక సంస్థలను వీరు వేలాది రూపాయల మేరకు మోసం చేశారని పోలీసులు చెప్పారు. దాడిలో ఇంతవరకు ఉపయోగించని స్టాంపులు, చెక్కులు, పోస్టలు సంచి, ఒక యూనిఫారమూ దొరికాయి.

—:o:—

వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి జులై 30న ఏలూరు వెళ్తారు. ఆగస్టు ఒకటిన ఏటికొప్పాక వెళ్తారు. తాండవ, వారాహ సభలలో పాల్గొని ఆయన సీలేరుకు వెళ్తారు. ఆగస్టు 3వ తేదీనాడు ఎగువ సీలేరు సభలో పాల్గొని, తుని వెళ్తారు.

ఆగస్టు 5వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

ఉపాధ్యక్ష పదవికి పోటీ

ఎడ్వర్డ్ కెనెడి నిరాకరణ

బోస్టన్, మసాచుసెట్స్, జులై 27: అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఈ ఏడాది తాను అభ్యర్థిగా ఉండబోనని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడి నిన్న ప్రకటించారు.

తన ఈ నిర్ణయం ఖచ్చితమైన తుది నిర్ణయమని, పునఃపరిశీలనకు ఏమాత్రం అవకాశం లేదని ఆయన ముందుగా సిద్ధం చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

నవంబరు ఎన్నికలలో ఉపాధ్యక్ష పదవికి పోటీ చేయడానికి ఎడ్వర్డ్ కెనెడి అంగీకరించగలరన్న వూహాగానానికి ఈ ప్రకటనతో స్వస్తి వాక్యం పలికినట్లయింది.

ఉపాధ్యక్షపదవికి పోటీ చేయడానికి అవకాశం కల్గడం మామూలు పరిస్థితులలో అంతేగొప్ప గౌరవంగాను, ప్రజాసేవ మరింతగా చేయడానికి సవాలుగాను తాను భావించేవాడినని, కాని ఈ ఏడాది తనకు అది అసాధ్యమని ఆయన అన్నారు. యిందుకు కారణం పూర్తిగా వ్యక్తిగతమైనదని గత నెల సంఘటనలు (రాబర్ట్ కెనెడి హత్య) మూలంగా వచ్చిన బాధ్యతలవల్ల వ్యక్తిగత కారణాలు ఉత్పన్నమైనాయని ఆయన వివరించారు.

—:o:—

ఒరిస్సా ముఖ్యమంత్రి పశ్చిమ జర్మనీ పర్యటన

భువనేశ్వర్, జులై 28: ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ వచ్చే నెల పశ్చిమ జర్మనీలో మూడు వారాల పర్యటన జరుపుతారు.

ఒరిస్సాలో పరిశ్రమలు నెలకొల్పటానికి గల అవకాశాల గురించి పశ్చిమ జర్మనీ పారిశ్రామిక వేత్తలతో తాము మాట్లాడగలమని ఆయన న్యూఢిల్లీకి విమానంలో బయలుదేరి వెడుతూ విలేకరులతో చెప్పారు.

శ్రీ సింగ్‌దేవ్, న్యూఢిల్లీలో అయిదవ పైనాన్సు కమిషన్‌తో చర్చలు జరుపుతారు.

తిరుపతిదేవస్థానంకు మైసూరు ఏనుగు

తిరుపతి, జులై 28: తిరుపతి దేవస్థానంవారికి మైసూరు ప్రభుత్వం, "విజయలక్ష్మి" అనే 12 సంవత్సరాల ఏనుగును బహూకరించింది.

మొన్న సాయంకాలం ఎగువ తిరుపతిపై జరిగిన ఒక సభలో మైసూరు ఆటవీ శాఖ మంత్రి శ్రీ ఎ. హనుమంతప్ప, తిరుమల—తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ పి.ఎన్. అప్పారావుకు లాంఛనప్రాయంగా ఈ ఏనుగును బహూకరించారు.

తిరుపతి యాత్రీకులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలుగజేస్తున్న సౌకర్యాలకు మైసూరు మంత్రి రాష్ట్రప్రభుత్వాన్ని అభినందించారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టు

జెనరేటర్‌కు ఆగస్టు 3న ముఖ్యమంత్రి ప్రారంభం

హైదరాబాద్, జులై 28: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 1న ఇక్కడ నుంచి విమానంమీద విశాఖపట్టణం వెడతారు. ఆ రోజున ఏటికొప్పాకలో కీర్తిశేషులు రావు బహదూర్ సి. వి. ఎస్. నరసింహరాజు, శ్రీ పి. ఎల్. ఎన్. రాజు విగ్రహాలను ఆవిష్కరిస్తారు.

మరునాడు తాండవ రిజర్వాయరును పరిశీలించి, నాథవరం వద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

వరాహ రిజర్వాయరుకు ప్రారంభోత్సవంచేసి చింతపల్లి బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఆగస్టు 3న ఎగువ సీలేరు జెనరేటింగ్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

మరునాడు తుని సందర్శిస్తారు. ఆగస్టు 5న తిరుమలై చేరుతారు.

పంజాబ్‌లో ప్రభుత్వ వైద్యుల ఉమ్మడి సెలవు

గైర్ హాజరుగా పరిగణిస్తామని ఆరోగ్య మంత్రి ప్రకటన: కోర్కెల పరిశీలన

చండిఘర్, జులై 27:

మూకుమ్మడిగా రెండు రోజులు పంజాబ్ సివిల్ మెడికల్ సర్వీసు ఉద్యోగులు సెలవు పెట్టారు. దీనిని "గైర్ హాజర్‌గా" పరిగణిస్తామని రాష్ట్ర ఆరోగ్య మంత్రి మహంత్ రామ్ ప్రకాశ్ దాస్ ప్రకటించారు.

సుమారు 600 మంది డాక్టర్లు మూకవుమ్మడిగా సెలవు పెడుతూ తమకు, ప్రభుత్వ సర్వీసులోని వైద్యులకు మధ్య 'వ్యత్యాసం' చూపబడుతున్నందులకు నిరసన ప్రకటించారు. అంబాలా, జిల్లా, తాలూకా ప్రధాన నగరాలలో ఉన్న ఆసుపత్రులు, కొన్ని ప్రయివేటు కేంద్రాలలోని ఆసుపత్రులు పనిచేస్తున్నాయని మంత్రి ప్రకటించారు.

ఈ డాక్టర్ల కోర్కెలు పరిశీలనలో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ సర్వీసులోగల డాక్టర్ల స్కేళ్లను తులాంచించి వీరికి కూడా కొత్త వేతనాల గ్రేడ్‌లను రూపొందించాలని అనుకుంటున్నామని మంత్రి వివరించారు.

త్రివేంద్రం హౌస్ సర్జన్ల సమ్మె విరమణ

త్రివేంద్రం, జులై 27: నిన్న త్రివేంద్రంలో ప్రారంభమైన హౌస్‌సర్జన్ల మెరుపు సమ్మె నేడు అల్లెప్పీ, కాలికట్, ఎర్నాకులంలకు ప్రాకిందిగాని నేటి సాయంకాలం విరమించుకోబడినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారం తెలుపుతున్నది. కేరళ ఎస్.ఎస్.పి.ఎం.ఎల్.ఏ. తమపట్ల అమర్యాదగా ప్రవర్తించారని క్షమాపణ కోరుతూ మొదట హౌస్‌సర్జన్‌లు ఈ సమ్మె ప్రారంభించారు.

నాగాల దాడి

ఇంఫాల్, జులై 27: మణిపూర్‌లోని తామెన్‌లాంగ్ సబ్ డివిజన్‌లోని కాల్పుల విరమణ రేఖ ప్రాంతంలో ఉన్న ఒక స్వచ్ఛంద దళ శిబిరంపై బుధవారం సాయంత్రం అజ్ఞాత నాగాలు దాడి జరిపి, శిబిరాన్ని ధ్వంసం చేశారని అధికార ప్రతినిధి నేడు పేర్కొన్నారు.

కట్లేరు సభలో దుర్ఘటన

వేదికలో కొంతభాగం కూలి 9 మందికి గాయాలు

ఖమ్మం, జులై 27: లంకసాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభకు ఇక్కడికి సమీపంలోని కట్లేరువద్ద ఒడ్డున ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రత్యేకంగా అమర్చిన వందిరిలో కొంత భాగం, సభ ప్రారంభమైన కొంత సేపటికి వచ్చిన వర్షంవల్ల కూలిపోయింది. కనీసం తొమ్మిదిమందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో కొంతసేపు సభలో సందరగోళం జరిగింది. ముఖ్యమంత్రి కొన్ని నిముషాలసేపు తన ప్రసంగాన్ని ఆపు చేయవలసి వచ్చింది.

ఫోన్: 35690 తంతి: 'KINGBEEDI'



హెచ్చరిక

మెస్సర్స్ కొప్పు గురన్న సన్స్
విజయనగరం (ఆంధ్రప్రదేశ్)

వారు తేదీ 6-6-68 నుండి మా డిస్ట్రిబ్యూటర్లుగా పనిచేయడంలేదు.

వారితో ఏ వ్యక్తిగాని కరీం బీడీల విషయమై లావాదేవీలు జరుపుచున్నయెడల అట్టివారిపై చట్టరీత్యా చర్యలు తీసికొనబడును.

ఎ. సత్తార్ ఖాన్,
ప్రొప్రయిటర్,
కరీం బీడీ ఫ్యాక్టరీ & ప్రెస్,
కేర్-సి, జవహర్ స్ట్రీట్ రోడ్, మద్రాసు-21.

—Paramount



Printed and Published for Nageswara [illegible] Private Ltd., by [illegible] Radhakrishna [illegible] Gandhinagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone Vijayawada 5667 & 5226.